RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

www.aksharavedam.com

ప్రతి అక్షరం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 265 పేజీలు - 08 వెల - 02/- శుక్రవారం 15 ఆగస్టు 2025

## ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి

# గర్వకారణం

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం

ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం

స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్

ద్రవ్యోల్బణం తగ్గుముఖం ..బలంగా ఆర్థిక వ్యవస్థ

స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము



**అక్షర వేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 14:** స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే మిగతా2లో...

## వర్షాలపై అప్రమత్తంగా

# ఉండండి

తక్షణ సహాయ చర్యలకు సిద్ధం కావాలి

సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల

రెవెన్యూశాఖ మంత్రి




**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్14:** వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు– తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

## 30 ఏళ్ల తర్వాత చరిత్ర

# తిరగరాశాం

కష్టపడిన నేతలు, కార్యకర్తలకు అభినందనలు

జడ్పీటిసిల విజయంపై చంద్రబాబు హర్షం



**అక్షర వేదం/అమరావతి, ఆగస్టు 14:** రెండు చోట్లా టీడీపీ ఘన విజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. కడప జిల్లా టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు మిగతా2లో...




## సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లిగంజ్ భేటీ

## ఇవిఎంలను తెచ్చిందే

# రాజీవ్ గాంధీ

మీడియా సమావేశంలో రాహుల్ పై మండిపడ్డ ఎంపి రఘునందన్



**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్14:** దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాలెట్ పేపర్ కాదని మిగతా2లో...




## కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38 మంది మృత్యువాత

భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు

సహాయక చర్యలకు దిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలు



## పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం

ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పందం

**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్14:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ–, తెలంగాణ పోలీసు మిగతా2లో...

## ఎన్నికల సంఘానికి

# గట్టి దెబ్బ

తొలంగించిన 65లక్షల పేర్లనుప్రచురించండి

మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి

19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి...22 నాటికి మాకు ఇవ్వండి

బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ

ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం



**అక్షర వేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ఓట్ల తొలగింపుపై తాము ఎవరికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదని వాదించిన భారత ఎన్నికల సంఘానికి(ఈసీ) సుప్రీం బుధవారం గట్టి కౌంటర్ ఇచ్చింది. బీహార్‌లో ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను కారణాలు పేర్కొంటూ ఆగస్టు 19లోగా ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈసీని ఆదేశించింది. ప్రతి ఓటరుకు అందుబా టులో ఉండేందుకు వీలుగా ఈ 65 లక్షల పేర్ల జాబితాను ముద్రించాలని కూడా ధర్మాసనం ఈసీని ఆదేశించింది. ఈసీ తప్పిదం వల్ల తమ పేర్లు ఓటర్ల జాబితాలో కోల్పోయిన వారు ఆధార్ కార్డుల కాపీని జతచేసి తమ క్లెయిమ్‌లు సమర్పి ంచవచ్చని కూడా సుప్రీంకోర్టు సూచించింది.

## మైనస్‌లోకి తెలంగాణ

# ద్రవ్యోల్బణం

● అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే ఈ దుస్థితి ● ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే కారణం

● ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్, హరీష్ రావు



**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్14:** వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు– దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని మిగతా2లో...

## ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ




**అక్షర వేదం/నాగపూర్,ఆగస్ట్14:** అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్–పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని మిగతా2లో...

# 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశాం

(మొదటి పేజీ తరువాయి)

జరిగాయి కాబట్టి.. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాగే ఒంటిమిట్ట గెలుపుపైనా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల్లో కష్టపడి టీడీపీకి ఘన విజయాన్ని సాధించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ ఘన విజయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీ-డీపీ అభ్యర్థి ఘన విజయంపై మంత్రులతో మాట్లాడారు. కడప జిల్లాలోని టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పులివెందుల కౌంటింగ్‌లో 30 ఏళ్ల తర్వాత ఓటు- వేశామని ఓటర్లు స్లిప్ పెట్టారని .. అంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయనేది ప్రజలు గమనించాలని సూచించారు. టీడీపీ నేతలు పులివెందుల విజయంపై ప్రజలను చైతన్యం చేసే విధంగా మాట్లాడాలని మార్గ నిర్దేశం చేశారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారని నొక్కిచెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ఓటు వేశారనేది ఏపీలో ప్రజలకు తెలియచేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయని కూడా చెప్పాలని మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు.

# మచైల్ మాత యాత్రలో అపశృతి: 22 మంది మృతి



**అక్షర వేదం/శ్రీనగర్: ఆగస్టు 14:** జమ్మూ కశ్మీర్ రాష్ట్రం మచైల్ మాత యాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. వరదల్లో కొట్టుకొని పోయి 22 మంది మృతి చెందారు. కిష్త్వార్ జిల్లాలో కుంభ వృష్టితో మచైల్ మాత యాత్రకు వెళ్లే దారిలో భారీ వర్షం పడడంతో భక్తులు వరదల్లో కొట్టుకొనిపోయి 22 మంది మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మచైల్ మాత యాత్రను వెళ్లే భక్తులను నిలిపివేశారు. 65 మందిని రెస్క్యూ టీమ్ కాపాడారు. జమ్ము కశ్మీర్ భారీ వర్షాలు కురవడంతో కొండ ప్రాంతాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

# సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లిగంజ్ భేటీ



**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్14:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్.÷-లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.

# ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పూర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు- విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు- ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

# పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

(మొదటి పేజీ తరువాయి)



శాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ-, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ- ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీ-రియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ- వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ- ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు- కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

# ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి)

78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్ప ందన ఇదని, దీనితో మన సాయుధ దళా లు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు- హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించామని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్య్రం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్య్రం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం- 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్యం కోసం మహనీయులు చేసిన త్యాగా లను గుర్తుచేశార న్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణ ంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38 మంది మృత్యువాత

**● భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు ● సహాయక చర్యలకు తిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలు**

**అక్షర వేదం/శ్రీనగర్: ఆగస్టు 14:** జమ్మూకాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ-గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం జరిగిన క్లౌడ బస్ట్‌లో 38 మంది మృత్యువాత పడ్డారని సమాచారం. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంటన్నారు. మేఘ విస్పోటనం కారణంగా సంభవించిన మెరుపు వరదల తో 38 మంది మరణించారు. 75 మంది తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. ఇక క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రికి జిల్లా యంత్రాంగం తరలించింది. మరో 70 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మేఘ విస్ఫోటనం అనంతరం చోటు- చేసుకున్న పరిణామాలపై గవర్నర్, సీఎంలతో కేంద్ర మంత్రి అమిత్ షా ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ- కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వరద కారణంగా 12 మంది మరణించడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటు-ంబాలకు సానుభూతి తెలిపారు.



అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంకోవైపు దేశ రాజధాని ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లో ఎడతెరపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు అంటే గురువారం ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో మరింతగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక హిమాచల్ ప్రదేశ్ అంతటా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటివరకూ 241మంది మరణించారని ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. వారంతా.. వర్షాధార విపత్తులతోనే మరణించారని వివరించింది.

# మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం -0.44శాతం ఉండగా, జాతీయ సగటు-2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో -0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా 1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం తగ్గుదల మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీ-ఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హోప్‌లెస్ గవర్నమెంట్, హోప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ-, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు. లేకపోతే, తెలంగాణ ఆర్థిక భవిష్యత్తు మరింత దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ పురోగతి పథంలో నడవాలంటే, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోవాలని కేటీ-ఆర్ హితవు పలికారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి కాంగ్రెస్ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక నిర్వహణలో వైఫల్యం చెందారని.. ఆయన ఆరోపించారు. రాష్ట్రం ప్రమాదకర ద్రవ్యోల్బణ స్థాయిలోకి ప్రవేశించిందని తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుందని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతమని తెలిపారు. డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోందని విమర్శించారు. ఆరోగ్యకరమైన వృద్ధిని నిర్ధారించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ కూడా ద్రవ్యోల్బణాన్ని 2-6శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టు-కుందని సూచించారు. కానీ తెలంగాణ ఇప్పుడు 0 శాతం కంటే తక్కువగా ఉందని వివరించారు. గ్రామీణ, పట్టణ ద్రవ్యోల్బణం జూన్‌లో -0.93 శాతం ఉంటే.. జూలైలో -0.44 శాతానికి కు పడిపోయిందని పేర్కొన్నారు. ఇది విజయం కాదు.. ఇది ఆర్థిక రెడ్ అలర్ట్ ఆయన స్పష్టం చేశారు.

# ఇవిఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

ఆ నాటి రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు-. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. మొదట్లో బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే కేసీఆర్ ఎట్లా ఓడిపోతారు. బంగ్లాదేశ్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో గోడ కట్టాలన్న ప్రతిపాదనను మమత బెనర్జీ తిరస్కరించారు. సరిహద్దు గోడ లేకపోవడం వల్లే బెంగాల్ ద్వారా చొరబాటు దారులు దేశంలోకి ప్రవేశిస్తున్నారు. కేటీఆర్‌కు ఎండదెబ్బ కొట్టి తిక్కతిక్కగా మాట్లాడుతున్నారు. కోర్టు తీర్పులు భాజపాకి ఎందుకు చెంప పెట్టు అవుతాయి. ఎమ్మెల్సీల రద్దుపై తుది తీర్పు ఉంది. తుది తీర్పు వచ్చాక చెంప దెబ్బ ఎవరికి తగులుతుందో చూద్దాం అని రఘునందన్‌రావు అన్నారు. తన నియోజకవర్గంలో కూడా రోహింగ్యలకి ఓటు ఇచ్చారన్నారు. ఫారిన్ ఆర్గనైజేషన్ లు ఏజెన్సీలు దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నాయని.. ఫండింగ్ చేస్తున్నాయన్నారు. దొంగ ఓట్లతో గెలిచారని కోర్టు చెబితే ఇందిరా గాంధీ ముఖం చూపించలేక కొంగు కప్పుకొని పోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించాలని సూచించారు.

## చెన్నూరులో యూరియా కోసం క్యూ లైన్‌లో చెప్పులను పెట్టిన రైతులు



**అక్షర వేదం/చెన్నూరు మంచిర్యాల జిల్లా ఆగస్టు 14:** మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం కేంద్రంలోమంత్రి వివేక్ వెంకటస్వామి నియోజకవర్గంలో యూరియా కొరత. యూరియా అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్నారని ఆరోపిస్తున్న రైతులు. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండల కేంద్రంలో యూరియా కోసం చెప్పులు క్యూలైన్ల పెట్టి పడిగాపులు కాస్తున్న రైతులు. వారం రోజులైనా ఒక్క బస్తా కూడా ఇవ్వలేదని, అధికారులు పట్టించుకోవడం లేదని రైతుల ఆవేదన. యూరియా అంతా మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపిస్తున్న స్థానిక రైతులు

## మహిళా అదృశ్యం



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/ మేడిపల్లి:ఆగస్టు 14:** మహిళా అదృశ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కమల నగర్ లో నివసించే బద్రమ్మ (45) అనే మహిళ కనిపించకుండా పోయిందని పోలీసులు తెలిపారు. గత కొంతకాలంగా కమలానగర్లో నివసించే తన కూతురి సౌజన్య ఇంటి వద్ద ఉంటుంది. ఈనెల 9న రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని సౌజన్య తన సొంత గ్రామానికి వెళ్ళింది. మర్నాడు తిరిగివచ్చి సూచేసరికి తల్లి భద్రమ్మ ఇంటి వద్ద లేదని, చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించలేదని తెలిపారు. భద్రమ్మ కూతురు సౌజన్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ గోవింద్ రెడ్డి పేర్కొన్నారు.

## వనపర్తి జిల్లాలో వార్ 2 రిలీజ్ సందర్భంగా అన్నదాన కార్యక్రమంద




**అక్షర వేదం/వనపర్తి:** వనపర్తి జిల్లా శ్రీరామ థియేటర్ వార్ 2 సినిమా విడుదల సందర్భంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ తరపున, ఫ్యాన్స్ వనపర్తి ఎన్టీఆర్ సేవాసమితి వనపర్తి జిల్లాలో 2000 మందికి అన్నదానం చేయడం జరిగిందినందమూరి అభిమానులు ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మొదటి బెనిఫిట్స్ షో నుంచి రాత్రి 9 గంటల వరకు అభిమానుల కోలాహలం బాణాసంచ తో ఆనందింపజేశారు

## శ్రీకృష్ణ జన్మాష్టమి ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ చేసిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**అక్షర వేదం/వనపర్తి: ఆగస్టు14:** వనపర్తి జిల్లా వల్లభ నగర్ బాలకృష్ణ ఇంటిదగ్గర త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక వనపర్తి కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆగస్టు 16 నుండి 17వ తేదీ రోజు ఊరు ఎరిగింపు కార్యక్రమం ఉంటుంది. ఈ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి వారిని వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కమిటీ అధ్యక్షుడు వెంకటరాములు, సురేష్ అంజి,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దరూర్‌లో బీజేపీ వినతిపత్రం సమర్పణ



**అక్షర వేదం/దరూర్, ఆగస్టు 14:** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే. అరుణమ్మ సూచనలతో, స్థానిక సమస్యలపై బీజేపీ యువ నాయకురాలు డీకే. స్నిగ్ధా రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, మండల నాయకులతో కలిసి మండల తహసీల్దార్ నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీకే. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ –"దరూర్ మండల కేంద్రంలో రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయి. బురద పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే రోడ్లను మరమ్మత్తు చేయాలి" అని కోరారు. అదేవిధంగా, "కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో యూరియా సరిపడా సరఫరా చేసినప్పటికీ, ఇక్కడ రైతులకు అందుబాటులో లేకపోవడం విచారకరం. ఈ అంశంపై తగు చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బొటే, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షుడు దరూర్ కిష్టన్న, గద్వాల మాజీ అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, మండల తిమ్మా రెడ్డి, మార్లబీడు జనార్దన్ రెడ్డి, బలిగేరా నల్లా రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రాజేష్ అయ్యా, బీజేపీ సీనియర్ నాయకులు క్రిష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీను, బాబుల్ రెడ్డి, వేమా రెడ్డి, దోర్నాల శేఖర్ అయ్యా, నరసింహ ఆచారి, తిప్పన్న, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గంగాపురి స్టేజి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం






**అక్షర వేదం/మంథని,ఆగస్టు14:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డు గంగపురి చౌరస్తా వద్ద వరుస ప్రమాదాలతో నెత్తుటి ఏరును తలపిస్తుంది. గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు లారీ ఏపీ 15 ఎక్స్ 7254 ద్విచక్ర వాహనం యమహా ఆర్ 15 బైకును ఢీకొన్న సంఘటనలో పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ద్విచక్ర వాహనంపై మంథని కి వచ్చి పెద్దపల్లి వైపు వెళుతుండగా ఈ సంఘటన జరిగింది. ద్విచక్ర వాహనంపై ఇద్దరు ప్రయాణిస్తుండగా ఒకరు అక్కడికి అక్కడే మృతిచెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రున్ని ప్రైవేటు అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. గతంలో నార్ల వెంకటేష్ సైకిల్ పై వెళ్తుండగా ఇదే చోట లారీ ఢీకొని మృత్యువాత పడ్డాడు. మల్హర్ రావు మండలం,తాడిచెర్ల కు చెందిన ఒక వ్యక్తి గంగపురిలో తన బంధువుల దశదినకర్మకు హాజరై తిరిగి వెళుతుండగా గంగాపురి స్టేజి వద్ద బస్సు ఢీకొని చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంవత్సరం ప్రథమార్థంలో బోయిన్ పేట్ కు చెందిన యువకుడు కారు,ట్రాక్టర్ ఢీకొని మృతి చెందాడు. ఇన్ని దుర్ఘటనలు జరిగి ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న ప్రజా ప్రతినిధులు కానీ,సంబంధిత అధికారులు గంగాపురి స్టేజి వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంగాపురిని ఆనుకొని సత్యసాయి రైస్ మిల్లు ముందు ప్రమాదకరమైన మూల మలుపు ఉన్నది. అక్కడ కూడా ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలకు కారణం అవుతున్నది. ప్రధాన రహదారి విస్తరించిన సందర్భం లో వాహనాల రాకపోకలు పెరగడం వాహనదారులు అతివేగంతో వెళ్లడం,మధ్యలో డివైడర్లు లేకపోవడం వలన వాహదారులు ఇష్ట రీతిన వెళ్తూ ప్రమాదాలకు కారణం అవుతుంది. గంగాపురి స్టేజి నుంచి ముత్తారం వైపు వెళ్లే రహదారిలో ఎస్ ఆర్ మల్టీప్లెక్స్ సినిమా థియేటర్,ఆర్ ఆర్ గార్డెన్స్ ఉండడంతో వాహనాల రాకపోకలతో రద్దీగా మారింది. ఇక్కడ చౌరస్తా వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు గాని స్పీడ్ బ్రేకర్లు గాని లేకపోవడంతో వాహనదారులు ఇష్టం వచ్చినట్లు వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇకనైనా ఆర్ఎండి సంబంధిత అధికారుల్లో చలనం వచ్చి మరో ప్రమాదం జరగకముందు ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులతో పాటు స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు..

## భారీ వర్షాల నేపథ్యంలో వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నాం

• జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**అక్షర వేదం/జోగులంబ గద్వాల్ ప్రతినిధి ఆగస్టు/14:** గురువారం గద్వాల పట్టణంలోని అగ్నిమాపక కార్యాలయాన్ని, ఎర్రవల్లి కేంద్రంలోని 10వ బెటాలియన్ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కార్యకలాపాలను, విపత్తు సమయంలో వినియోగించే పరికరాలను, ఎర్రవల్లి నుండి షేక్ పల్లి మార్గంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను, తిమ్మపూర్ గ్రామంలోని చెరువును ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,మరో రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా, వెంటనే స్పందించేందుకు ఎస్‌డీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉండాలని సూచించారు. వరదలు లేదా ఇతర సహజ విపత్తుల సమయంలో ఎస్‌డీఆర్ఎఫ్ బృందం ప్రాణరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని,ఇది సాధారణ పోలీసు సిబ్బందితో పోలిస్తే ప్రత్యేక శిక్షణ, నైపుణ్యాలు కలిగిన దళమని ఆయన పేర్కొన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని ఫీల్డ్‌లో సమర్థవంతంగా ఉపయోగించాలని, కొత్త పరికరాల వినియోగంతో ఆపదలో ఉన్న వారిని కాపాడాలని ఉన్నారు. విపత్తులు సంభవించినప్పుడు ఎస్ డి ఆర్ ఎఫ్ పాత్ర నిర్ణయాత్మకమైనదని, ప్రజల ప్రాణాలతో పాటు మీ భద్రత కూడా అంతే ముఖ్యమైనదని అన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రాబోయే విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎస్‌డీఆర్ఎఫ్ ప్రత్యేక శిక్షణ పొందిన బృందం కావున, శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను ఫీల్డ్‌లో సమర్థంగా వినియోగించి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించాలని సూచించారు. ప్రతి అధికారి క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించి,ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ముందుండి ఆదర్శంగా నిలవాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు సేవలు అందించడం ఒక అవకాశమని, ప్రతికూల పరిస్థితులలో పని చేయాల్సినప్పుడు సమర్థవంతంగా ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం మంచి పరికరాలు అందించినందున వచ్చే రోజులలో విపత్తుల సంభవిస్తే సంసిద్ధంగా ఉండాలన్న ఎర్రవల్లి మండలంలోని ఎర్రవల్లి నుండి షేక్ పల్లి వెళ్లే మార్గంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. తిమ్మాపూర్ గ్రామంలోని చెరువును పరిశీలించి నీరు పారే మార్గంలో అవసరమైన మరమ్మతు పనులను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 10వ బెటాలియన్ కమాండెంట్ జయరాం, డిఎస్పీ మొగలయ్య, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి,ఎర్రవల్లి తహసీల్దార్ నరేష్, జిల్లా అగ్నిమాపక అధికారి అశోక్, తదితరులు పాల్గొన్నారు

## సాయిరాం ఎంటర్ ప్రైజెస్ స్టీల్, సిమెంట్ షాప్ ప్రారంభోత్సవం



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి: బోడుప్పల్,ఆగస్టు14:** బుధవారం నాడు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్ల లో శ్రీ సాయిరాం ఎంటర్ ప్రైజెస్ స్టీల్, సిమెంట్ షాప్ ను మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,బోడుప్పల్ నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ నగరం వ్యాపార సముదాయలతో అభివృద్ధి చెందుతుందన్నారు. వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, రాసాల వెంకటేష్ యాదవ్,నాయకులు కుర్రి శివశంకర్, రాసాల కుమార్ యాదవ్, హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## జేసీఎల్ స్పోర్ట్స్ జోన్‌ను ప్రారంభించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి






**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి: పిర్జాదిగూడ, ఆగస్టు14:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని శబరి గార్డెన్ సమీపంలో స్టిఫిన్, మేమెన్, మ్యారీ, నూతనంగా ఏర్పాటు చేసిన జేసీఎల్ స్పోర్ట్స్ జోన్ ను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడల ప్రాధాన్యం, యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. జేసీఎల్ స్పోర్ట్స్ జోన్ ప్రారంభంతో స్థానిక క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 4వ డివిజన్ అధ్యక్షులు యాసారం శ్రీనివాస్, కోనేటి వెంకట్, మునుకుంట్ల కిరణ్, ప్రభాకర్,మెట్టు, సుభాన్, రజని యువ నాయకులు కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**అక్షర వేదం/వనపర్తి:** బొల్లి బాలమాషమ్మ భర్త పేరు కీ.శే. బొల్లి బాలకృష్ణ వారి కొడుకు బొల్లి భాను ప్రసాద్ గత కొన్ని రోజులుగా గుండె సంబంధిత అనారోగ్య కారణంతో నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు. హాస్పిటల్ బిల్లులు మరియు ఆర్థిక భారం కారణంగా అంబేద్కర్ నగర్ కాలనీ ఫస్ట్ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్డాకుల రాజు మరియు రెండో వార్డ్ అధ్యక్షుడు గాడి మూడి గణేష్ వనపర్తి ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్ కి ఇట్టి విషయం తెలియజేయగా వారు వెంటనే వనపర్తి శాసన సభ్యులు తూడి మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి రెండు లక్షల రూపాయల ఎల్‌ఓసిని హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కేబీ నాయుడు ( ఎమ్మెల్యే పిఏ) చేతుల మీదుగా బొల్లి బాలమాషమ్మ, కాంగ్రెస్ యువ నాయకులు గంధం ఉత్తంకుమార్ తీసుకోవడం జరిగింది..సరైన సమయములో రెండు లక్షల ఎల్‌ఓసి ఇచ్చి ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే కి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంధం సునీల్ కుమార్,వినయ్ కుమార్ ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జూలై నెలలోనే వనపర్తి నియోజకవర్గంలో 29 మందికి ఎల్ ఓ సి అందజేసిన (58లక్షల 60వేల రూపాయల) విలువైన ఎల్‌ఓసిలు అందజేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డికి వనపర్తి నియోజకవర్గ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

• వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు,

ఏఐపిసి నేషనల్ హెడ్ ( హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్)

**అక్షర వేదం/వనపర్తి:** పెబ్బేర్ మండలం జానంపేట గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి ,పార్వతిల కొడుకు వివాహం హైదరాబాద్ లో ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఇట్టి వివాహ వేడుకకు వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై శరత్ కుమార్ రెడ్డి , దేవి మౌనిక లకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులకు లకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్ల పాపలతో ఉండాలని ఆశీర్వదించారు. కార్యక్రమం లో టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి విగ్నేష్, డాక్టర్ మాసిరెడ్డి, కృపాకర్ రెడ్డి, మహేష్ కుమార్ రెడ్డి, వంశీ,బంధుమిత్రులు పాల్గొన్నారు



# మంత్రి ప్రత్యేక చొరవతో మారనున్న మంథని ప్రభుత్వ ఆసుపత్రి రూపురేఖలు





**అక్షర వేదం/మంథని,ఆగస్టు14:** మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాల కోసం 20 లక్షల నిధులు కేటాయించిన మంత్రి.తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాలతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నిధులు మంజూరు చేయడం జరిగింది.మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల కొరతతో రోగులు ఇబ్బందులు పడకుండా ఇద్దరు నూతన డాక్టర్ నియమించడం జరిగిందని జిల్లా మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు.రోగుల సౌకర్యార్థం 5 లక్షల రూపాయలతో సామాజిక ఆసుపత్రి నందు వెయిటింగ్ హాల్ నిర్మాణం చేయడం జరిగింది.మాత శిశు ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కోసం కొత్తగా 12లక్షలతో అల్ట్రా సౌండ్ స్కానింగ్, పుట్టిన పసిపాపల కోసం 1.12 లక్షలతో వార్నర్,ఫోటోతెరపి సామాజిక,మాతా శిశు ఆసుపత్రి నందు రోగుల సౌకర్యం 1.80 లక్షలతో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు చేసి త్వరలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని డాక్టర్ శ్రీధర్ తెలిపారు.రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా మందులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని,ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకంతో వస్తున్న రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించడమే ప్రథమ లక్ష్యమని జిల్లా మెడికల్ సూపర్ డెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు..

# అల్లంపూర్ నియోజకవర్గం ఆర్డీఎస్ రైతుల చిరకాల కోరిక నెరవేరింది



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ప్రతినిధి ఆగస్టు/14:** మల్లమ్మ కుంట రిజర్వాయర్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు అల్లంపూర్ ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కి ధన్యవాదములు గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం తనగల గ్రామంలో తుమ్మిళ్ల లిఫ్టు కింద అప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి అల్లంపూర్ నియోజకవర్గం ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తూ దశబ్ద కాలంలో ఆర్డీఎస్ రైతులు పడ్డ కష్టాలను చూసి చలించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గత ప్రభుత్వంపై పోరాటం చేసి ఆర్డీఎస్ రైతులతో భారీ ఎత్తున సింధనూరు దగ్గర దీక్ష చేసి అప్పుడు తుమ్మిల లిఫ్ట్ సాధించడం జరిగింది ఇప్పుడు పట్టు వీడనీ విక్రమార్కుడిల ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి మల్లమ్మ కుంట రిజర్వాయర్ అనుమతి ఇప్పించినందుకు సంపత్ కుమార్ కి అల్లంపూర్ నియోజకవర్గం రుణపడి ఉంటాం

# గ్రామ పంచాయతీలను, హెల్త్ సబ్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ




**అక్షర వేదం/జైపూర్ మంచిర్యాల జిల్లా ఆగస్టు 14:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు జైపూర్ మండలం లోని గంగిపెల్లి, శెటపెల్లి, కుందారం, గ్రామపంచాయతీని ఆప్ ఇన్స్పెక్షన్ లో భాగంగా సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. హెల్త్ సబ్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసి, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య పనులను, నర్సరీ, సెగ్రి గేషన్ షెడ్, స్మశానవాటిక ను పరిశీలించారు. వర్షాలు కురుస్తున్నందున గ్రామంలో నీటి నిల్వ లేకుండా చూడాలని, క్రమం తప్పకుండా ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంక్ లు శుభ్రపరచాలని, రెగ్యులర్గా క్లోరినేషన్ చేయాలని, రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులు లకీ అవగాహనా కల్పించడం జరిగింది. ఈ పర్యటనలో గౌరవ ఎంపీవో తో పాటుగా పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ప్రతిభారాణి, యం.విష్ణువర్ధన్ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దాతల సహాయం కోసం పేద కుటుంబం ఎదురుచూపు



**అక్షర వేదం/మహా ముత్తారం, ఆగస్టు 14 :**మహా ముత్తారం మండలం లోని యామనపల్లి గ్రామానికి చెందిన జాడి లక్ష్మణ్‌భూపాలపల్లి లో లారీ డ్రైవర్ గా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటన్న. తనకి ప్రమాదవశాత్తు కొన్ని నెలల క్రితం లారీ బోల్తాపడి తీవ్రంగా గాయపడ్డాడు అతని కాలు విరిగిపోవడం జరిగింది. రాడ్ వేసి ఆపరేషన్ చేసారు కానీ అది కొద్ది రోజులు మాత్రమే ఉంటుందని తరువాత సర్జరీ కచ్చితంగా తర్వాత చేసుకోవాలని డాక్టర్ చెప్పారు. సర్జరీ కి డబ్బులు లేక దాతల సహాయం కోసం కుటుంబ ఎదురుచూస్తుంది. దయచేసి దాతలు ఎవరైనా ఉంటే సాయం చేయమని ప్రాధేయపడుతున్నారు. ఇంటికి భరోసాగా ఉండి పని చేసి కేసులు పోషించాల్సిన ఇలా అవడం వారి కుటుంబానికి తిండి పరిస్థితి ఇబ్బందిగా ఉందని ఇప్పుడు ఇతనే పని చేయలేని స్థితిలో ఉన్నారు. నా ఆర్థిక పరిస్థితిని గుర్తించి దయగుణంతో నా కుటుంబానికి సహాయం అందించి నా కుటుంబాన్ని కాపాడాలని దాతలను జాడి లక్ష్మణ్ వేడుకుంటున్నాడు. దాతలు సహాయం జాడి లక్ష్మణ్ ఫోన్ పే నెంబర్ 9640442341కు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని నా విజ్ఞప్తి.

# బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- క్రమశిక్షణతో ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం పెంచేలా పనిచేయాలి: రామగుండం సీపీ






**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 14:** పోలీసులు క్రమశిక్షణతో నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని , పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు బాధితుల పిర్యాదు లపై తక్షణమే స్పందించాలని పోలీస్ అధికారులు రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ గురువారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఇతర నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీపీ మాట్లాడుతూ.. ప్రజల నమ్మకంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలు, ఫిర్యాదులకు స్పందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీపీ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను నాటారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసీపీఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్సైలు భూమేష్, రమేష్ లు పాల్గొన్నారు.

# విద్యార్థినులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న ఇంచార్జీ ఏటీడీఓ అవినీతి అక్రమాల పై పూర్తి విచారణ చేయాలి



**అక్షర వేదం/భీమరం మంచిర్యాల జిల్లా ఆగస్టు 14:** మంచిర్యాల జిల్లా బీమారం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల హెచ్ డబ్ల్య ఓ మంచిర్యాల ఇంచార్జ్ ఏ టి డి ఓ శ్రీ ఆకుల పురుషోత్తం విద్యార్థినులతో (ఆడ పిల్లలతో) వెట్టి చాకిరి చేయించుకుంటున్న ఈ అధికారిపై పూర్తి విచారణ జరిపించి వారిపై కఠిన చర్యలు తీసుకొనుట గురించి, మంచిర్యాల జిల్లా కేంద్రంలో 10వ తరగతి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మరియు పక్కకే గోడకు అనుకొని ఉన్న ట్రైబల్ వెల్ఫర్ స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ ఇంటర్ టు డిగ్రీ ఆ పై చదువుకునే ఆడ పిల్లలు ఉన్న అందులో ఏ టి డి ఓ ఆఫీస్ ఇందులో నుంచి ఏ టి డి ఓ ఆఫీస్ కాలి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ చెప్పిన నోటీస్ ఇచ్చిన కాలి చేయడం లేదు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లా నుండి చుట్టపు చూపు లాగ విధులకు హాజరు అవుతున్నారు. హాస్టల్ ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు మెను పాటించడం లేదని విద్యార్తినిల పట్ల ఉద్యోగులు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని వర్షంలో ఆందోళన చేస్తున్న పట్టించుకోకుండా ఆందోళన చేసే విద్యార్థుల దగ్గరికి వెళ్లి పక్కకు ఎస్ ఐ ఇతర అధికారులు ఉన్న ఆడపిలాలాతో గొడుగు పట్టించుకోవడం ఇంక ఏమేమి విద్యార్థినులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారో ఈ బీమారం హెచ్ డబ్ల్యూ ఓ ఇంచార్జ్ ఏ టి డి ఓ ఆకుల పురుషోత్తం గారు ఇంక ఏమైన జరిగిన దానికి ఎవరు బాధ్యత వహిస్తారని అదేవిధంగా చాల హాస్టళ్లలో మెను పాటించడం లేదని ఉద్యోగులు విద్యార్థులు మొత్తుకుంటున్నారు. మంచిర్యాల జిల్లాలో ఉన్న ఆశ్రమ పాఠశాల మరియు హాస్టల్ నుండి ప్రతి నెల నెల ఏ టి డి ఓ శ్రీ ఆకుల పురుషోత్తం మామూళ్లు తీసుకుంటున్నట్లు వార్తలు, కింది అధికారులు బాధితులు అక్కడక్కడ చెప్పుకుంటున్నారు ఎవరికైన చెప్పిన తిరిగి మా పైనే హాస్టల్ లలో ఆశ్రమ పాఠశాలలో తనికీలు నిర్వహించి తనికిల పేరుతో మా పై చర్యలకు పాల్పడుతారని లేదా ఇచ్చేదనికన్నా డబుల్ మామూళ్లు ఇవ్వాల్సి ఉంటుందని కొంత మంది కింది హాస్టల్ మరియు ఆశ్రమ పాఠశాల అధికారులు బయపడుతున్నారు కాబట్టి ఇలాంటి వెట్టి చాకిరి చేయించుకుంటున్న ఏ టి డి ఓ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్తి యువజన సంఘం. నేతకాని మహర్ కుల సంఘం. వంచిత్ బహుజన్ ఆఘాడి (విబిఏ) పార్టీ. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా బీమ్ రావు అంబేద్కర పార్టీ, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి విజ్ఞప్తి చేస్తుంది.విద్యార్థినులతో (ఆడ పిల్లలతో) వెట్టి చాకిరి చేయించుకుంటున్న ఆధారాలు, పోటోలు కొన్ని మాత్రమే జత చేయడం జరిగిందిగవ్వల శ్రీకాంత్‌రాష్ట్ర అధ్యక్షులు ప్రశాంత్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పెసి లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పిసిలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి పేసీలో మరియు గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ గారిని కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ తెలిపినారు మరియు సోషల్ మీడియా ద్వారా ఐటీడీఏ పీఓ ఉట్నూర్ మరియు మంచిర్యాల డిటిడిఓ పంపినట్లు తెలిపారు.

# అక్రమంగా వాహనంలో తరలిస్తున్న ఎరువులను సీజ్

**అక్షర వేదం/చెన్నూరు మంచిర్యాల జిల్లా ఆగస్టు 14:** మంచిర్యాల జిల్లా చెన్నూరు నుంచి పొరుగున ఉన్న మహారాష్ట్రకు అక్రమంగా వాహనంలో తరలిస్తున్న ఎరువులను ఫర్టిలైజర్స్ సీజ్ చేసిన కోటపల్లి పోలీసులు పట్టుకున్నారు. చెన్నూరులోని లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ దుకాణం నుంచి బొలెరో వాహనంలో డీఏపీ 32 బస్తాలు, 20-20 బస్తాలను మహారాష్ట్రకు తీసుకెళుతుండగా పట్టుకున్నట్లు కోటపల్లి ఎస్సై రాజేందర్ తెలిపారు.జాతీయ రహదారి నెంబర్ 63 పై గురువారం ఉదయం తనిఖీలు నిర్వహిస్తుండగా ఎరువులను తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మహారాష్ట్రకు ఎరువులు తరలి వెళ్లకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జాతీయ రహదారిపై నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. అందులో భాగంగా తనిఖీలు చేస్తుండగా వాహనం పట్టుబడినట్లు ఎస్సై వివరించారు. ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**అక్షర వేదం/వనపర్తి :** హైదరాబాద్ లోని ఆరాంగడ్ పలేడియం ఫంక్షన్ హాల్ లో రిజిస్ట్రేషన్ శాఖ రిజిస్ట్రార్ దాసరి వెంకట రమణ కుమారుని వివాహం జరిగింది. ఇట్టి వివాహ వేడుకకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులకు లకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్ల పాపలతో ఉండాలని ఆశీర్వదించారు.కార్యక్రమం లో బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కని స్వాగతం పలికారు నాయకులు



**అక్షర వేదం/జోగులంబ గద్వాల్ ప్రతినిధి ఆగస్టు/14:** ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్ నందు సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి అన్న కుమారుడు పటేల్ శేషి రెడ్డి వివాహం సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్కకి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు స్వాగతం పలికారు గద్వాల జిల్లా సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు భగవద్గీత అందజేత




**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ప్రతినిధి ఆగస్టు/14:** శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాకు వచ్చిన తెలంగాణ మంత్రి సీతక్క కు త్రైత సిద్ధాంత భగవద్గీతను అందజేయడం జరిగింది

## సింగరేణి హాస్పిటల్ ఫిట్ సెక్రటరీగా కుమారస్వామి

**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 14:** సింగరేణి ఏరియా హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తూ ఐఎన్టియుసి లో చురుకైన నాయకునిగా సేవలందిస్తున్న అడప కుమారస్వామి ని ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీగా నియమిస్తూ గురువారం కనీస వేతనాల కమిటీ చైర్మన్ ఐ ఎన్ టియుసీ సెక్రటరీ జనరల్ ప్రసాద్ చేతుల మీదుగా కుమార స్వామికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో నా హాస్పిటల్ ఫిట్ సెక్రటరీ నియమకానికి సహకరించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, ఏరియా ఉపాధ్యక్షులు సదానందం, సుశీలకి ధన్యవాదాలు తెలిపారు.



# కక్ష్యతోనే డిగ్రీ కళాశాలను దూరంగా కట్టించిండ్లు బిజేఎన్‌టీయూ ఎవరికి ఉపయోగపడుతుందో జవాబు చెప్పాలే

**కేసుల్లో ఇరికించే ప్రయత్నాలకు భయపడేది లేదు**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**అక్షర వేదం/మంథని,ఆగస్టు 14:** పేద,బడుగు బలహీనవర్గాల బిడ్డలు చదువకునే డిగ్రీ జూనియర్,ప్రైమరీ అంగన్‌వాడీ కేంద్రాలాంటి నిలయాలంటే మంత్రికి చులకనేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ అన్నారు.గురువారం మంథని మండలం మల్లెపల్లి శివారులోని ప్రభుత్వ డిగ్రికళాశాలను ఆయన సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు డిగ్రీ కళాశాల మంజూరీ చేయాలని మంథని కి చెందిన కొండెల మారుతి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టితే ప్రభుత్వం మంజూరీ చేసిందన్నారు. అయితే తన తండ్రి ప్రమేయం లేకుండానే డిగ్రి కళాశాల వచ్చిందని కక్ష్యతో మంథనికి దూరంగా మల్లెపల్లిలో నిర్మించారని ఆయన అన్నారు. బీద బిడ్డలు చదువుకుని ప్రయోజకులు అవుతారని అలాంటిది జరుగకూడదనే ఆలోచనతోనే ఊరికి దూరంగా ఏర్పాటు చేయించిన చరిత్ర మంత్రి దేనని ఆయన ఆరోపించారు.ఎక్కడ ప్రసంగించిన మంథనికి జేఎన్‌టీయూ,పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలను తీసుకువచ్చానని మంత్రి గొప్పలు చెప్తారని జేఎన్‌టీయూ కళాశాలలో 1118 మంది విద్యార్థులు ఇతర ప్రాంతాల వారు చదువుకుంటే మంథనికి చెందిన వాళ్లే కేవలం 72మంది మాత్రమే ఉన్నారన్నారు. అలాగే పాలిటెక్నిక్ కళాశాలలో వంద మందిలో కేవలం 16మంది మాత్రమే మంథని వాళ్లు చదువుకోవడం విడ్డూరమన్నారు.మంత్రి తీసుకువచ్చిన కళాశాలలు ఎవరికి ఉపయోగపడుతున్నాయో ఆలోచన చేయాలన్నారు. గతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య 360ఉంటే ప్రస్తుతం 120కి చేరిందన్నారు.మంత్రి అయిన తర్వాత ఒక్కసారి కూడా కళాశాలను సందర్శించి సమస్యలు,సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమన్నారు. పాలిటెక్నిక్,ఐటీఐ కళాశాలలు తీసుకువచ్చిన పర్మినెంట్ బిల్డింగ్ హాస్టల్ వసతి లేదని అంతేకాకుండా ఈ కళాశాలకు అనుబంధంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఫ్యాక్టరీలు,ఇండస్ట్రీలు తీసుకురావాలని ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. కేవలం నోట్ల సంచులు తీసుకువచ్చి ఓట్లు వేయించుకుని అధికారం చేజిక్కించుకోవడం తప్ప ఇక్కడి బీదబిడ్డల గురించి ఆలోచన చేసిన పాపన పోవడం లేదన్నారు.ఎవరైనా ఎదురుతిరిగితే గంజాయి పెట్టించి ఇరికించడమో ఏదైనా కేసులు పెట్టడం తప్ప ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలను బలోపేతం చేసే ఆలోచన లేదన్నారు.కుట్రలు, కుతంత్రాలకు నిలువెత్తు నిదర్శనం దుద్దిళ్ల కుటుంబమని గంజాయి కుట్రలో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన చరిత్ర మంత్రిదేనన్నారు.చదువులను ప్రోత్సహిస్తామని గొప్పలు చెప్పే మంత్రి చదువుకునే బిడ్డలకు ఎక్కడ ప్రోత్సహం అందిస్తున్నాడో చెప్పాలన్నారు. ఎదురు తిరిగి ప్రశ్నిస్తే కేసులు పెట్టించడం తప్ప చేసిందేమి లేదని కేసుల్లో ఇరికించే ప్రయత్నాలు చేసినా తాను భయపడనని తన కంఠంలో శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసం పోరాటం చేస్తానని దుద్దిళ్ల కుటుంబం నీతి నిజాయితిని ప్రజలు ముందు ఉంచుతానని అన్నారు. సమాజాన్ని వాడుకుని మోసం చేయడం కాదని చిత్తశుద్ది ఉంటే డిగ్రి కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంజూరీ చేసిన బిల్డింగ్‌ను పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు.అలాగే పేద విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పిస్తే డిగ్రీ కళాశాలకు విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అలాంటి ఆలోచన చేయాలని ఆయన హితవుపలికారు..

# కార్మిక సమస్యలపై ఐఎన్టియుసి ధర్నా





**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 14:** సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాల జిఎం ఆఫీస్ ల ముందు ధర్నా కార్యక్రమంలో భాగంగా గురువారం ఆర్జీ1 జిఎం ఆఫీస్ ముందు ఏరియా ఉపాధ్యక్షులు పుచ్చకాయల సదానందం అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు ధర్మపురి మాట్లాడుతూ.. సింగరేణిలో పెండింగ్ లో ఉన్న స్వంత ఇంటి కల నెరవేర్చాలని, పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ సింగరేణి సంస్థనే చెల్లించాలని. వార్షిక లాభాలలో 35 శాతం వెంటనే చెల్లించాలన్నారు. ఇంకా 17డిమాండ్ల తో కూడుకుని ఉన్న మెమోరాండంని పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి కి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి దాస్. నాయకులు ట్రైసన్ శ్రీను, గుండేటి శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, గడ్డం వెంకన్న, పుట్ట రమేష్, కూచినపల్లి శంకర్, పిట్ సెక్రటరీలు, కార్మికులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ కమిటీ విధులు పొడిగింపు

**- ప్రభుత్వ ఆదేశాలు జారీ**

**అక్షర వేదం/మహా ముత్తారం,ఆగస్టు14 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బాధ్యతలను 6 నెలలు పొడిగించినట్లు మహాముత్తారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో మార్క శ్రీధర్ తెలిపారు. జీవో నెంబర్ 74 పిఏసిఎస్, డిసిసిబి, మరియు టిజిసిఏబి సంస్థల వ్యవహారాలను నిర్వహించేందుకు ప్రస్తుత ఎన్నికైన సభ్యులను టిసిఎస్ చట్టం 1964 సెక్షన్ 32 (7)(ఎ) ప్రకారం పర్సన్ ఇన్చార్జిలుగా 6 నెలల పాటు లేదా ప్రభుత్వం తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు సీఈవో శ్రీధర్ తెలిపారు.




# నెట్టెంపాడులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

**డ్రైనేజీ లేక ఇళ్లలోకి చేరిన మురుగునీరు**

**మురుగునీరుతో కాలనీలు కంపు కంపు**

**ఎస్సీ కాలనీలో ట్రాన్స్ఫార్మర్ చుట్టూ నిండుకున్న మురుగు**

**ఇండ్లకు అర్త్ వస్తుందని మొర పెట్టుకున్నా కనికరించని వైన్యం**

**తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు**

**పట్టించుకోని పాలకులు అధికారులు**






**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ప్రతినిధి ఆగస్టు/14:** మండలలోని నెట్టెంపాడు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. కాలువల గుండా మురుగునీరు ప్రవహించే మార్గం లేక డ్రైనేజీ కాలువ నుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పుడు ఎలాంటి రోగాల బారిన పడాల్సివస్తుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు.ఇళ్లముందు ఉన్న కాలువల్లో మురుగు నీరు ఉన్నప్పటికీ, దుర్వాసన వెదజల్లుతుండ టంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండటంతో అనేక రకాలుగా వ్యాధుల బారిన పడతానేమోనని ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. ఎస్సీ కాలనీలో మురుగునీరు మొత్తం ట్రాన్స్ఫార్మర్ చుట్టూ చేరి అర్త్ వస్తుందని దీంతో భయాందోళనకు గురవుతున్నామని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ లేని కారణం గా స్థానికులు ప్రతి రోజూ మురుగు నీటి మధ్య సహజీవనం సాగిస్తున్నా అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని ఆరోపిస్తున్నారు. ఎవరైనా ప్రజలు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి ఎలాంటి స్పందన కనిపించకపోవడం శోచనీయం. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని,బీసీ,ఎస్సీ ఇతర కాలనీలో డ్రైనేజీలు లేక మురుగు వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నా మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా కాలువలు నిర్మించక పోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగు రోడ్లపై పారి నివాసాల మధ్య నిలుస్తూ దుర్గంధం వెదజల్లుతోందని మండిపడుతున్నారు. దీంతో కాలనీలో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. వర్షం పడితే జనం బయటకు రాలేని పరిస్థితి ఏర్పడిందని,ప్రజల సమస్యల పరిష్కరించడంలో అధికారులు మరియు పాలకులు పూర్తిగా విఫలం చెందడానికి ఈ ఘటన నిదర్శనం అని ఇప్పటికైనా అధికారులు మురుగునీరు నిల్వ ఉండకుండా వెళ్లేందుకు మార్గం దిశగా చర్యలు చేపట్టి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని నెట్టెంపాడు గ్రామ ప్రజలు, కాలనీవాసులు కోరుతున్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరిక




**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ప్రతినిధి ఆగస్టు/14:** జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి మంత్రి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు,సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు,లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని, అలాగే నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగ్ రావు వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ఖనిలో ప్రారంభమైన ప్రకృతి వైద్య చికిత్స శిబిరం.!



**దీర్ఘకాలిక వ్యాధులకు ఎలాంటి మందులు లేకుండా నయం చేసుకోవచ్చు: లయన్స్ క్లబ్**

**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 14:** గోదావరిఖని స్వతంత్ర చౌక్ లోని సిగ్మా ఆసుపత్రిలో ఈరోజు నుండి 19 వరకు రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాజస్థాన్ కు చెందిన డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆరోగ్య జీవన సంస్థాన్ సంస్థ ద్వారా 200 రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన వారికి వైద్య బృందం డాక్టర్ డీకే వైష్ణవ్, టిహెచ్ ఆకాష్ శర్మ, పిహెచ్ విష్ణు లాండ్యే ఉచిత ప్రకృతి వైద్య చికిత్స చేస్తున్నారు. ఈ మేరకు గురువారం ప్రకృతి వైద్య శిబిరాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గోదావరిఖని అధ్యక్షులు క్యాస శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రామగుండం లయన్స్ క్లబ్ వారు ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారని దీర్ఘకాలిక వ్యాధులైన మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, తల, మెడ, కీళ్లు నొప్పి, అధిక బరువు, థైరాయిడ్, వెరికోస్, మధుమేహం, పక్షవాతం తదితర 100కు పైగా సమస్యలను ఈ వైద్యం ద్వారా నయం చేసుకోవచ్చని నిత్య జీవన విధానంలో ఆరోగ్య సూత్రాలు వైద్యుల సూచనలు పాటించాలని ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లకొండ ఎల్లప్ప, ట్రెజరర్ రాజేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్ సి పి. మల్లికార్జున్, ఆర్ సి కజాంపురం రాజేందర్, సీనియర్ సభ్యులు బంక రామస్వామి, పి శరత్ బాబు, బేణి గోపాల్ త్రివేది, సత్యనారాయణ, రంగమ్మ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే ఇసుక డంపులు.

**- ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ**



**అక్షర వేదం/భూపాలపల్లి,ఆగస్టు14 :** టేకుమట్ల మండలంలో రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే ఇసుక అక్రమ డంపు చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఆయన మాట్లాడుతూ గరిమిళ్లపెల్లి రామకిష్టాపూర్ గ్రామాల్లో కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఇసుకను ఇందిరమ్మ ఇండ్లు పేరుతో గ్రామాల్లో డంపులు ఏర్పాటు చేసి, పట్టణాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని, ఈ తతంగం అంతా రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో జరుగుతుందని అన్నారు. టేకుమట్లలో ఇందిరమ్మ ఇండ్ల కోసం టేకుమట్ల మండలకేంద్రంలోని చలివాగు నుండి ఇసుక తరలించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా వాటిని పట్టించుకోకుండా రెవెన్యూ అధికారులు ఇష్టారీతినా వ్యవహారిస్తూ, అక్రమార్కులకు సహకరించే విధంగా ప్రవర్తిస్తున్నారని, ఇటీవల గరిమిళ్లపెల్లి, రామకిష్టాపూర్ గ్రామాల్లోని ఇసుక డంపులు అందుకు నిదర్శనం అని అన్నారు. ఈ దందా ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు అడుగంటిపోయి భవిష్యత్తులో సాగు, తాగు నీటికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టి, ఈ ప్రాంత సహజ వనరులను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**అక్షర వేదం/కాటారం, ఆగష్టు 14 :** మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్లో గురువారం ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. చిన్నారులు వేసిన గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలతో పలువురిని ఆకట్టుకున్నాయి. ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.




# భారతదేశం సమగ్ర అభివృద్ధిని సాధించాలి

**(79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల 15 ఆగస్టు పురస్కరించుకొని )**

**అక్షర వేదం/హనుమకొండ:** 1947 ఆగస్టు 15న 200 ఏళ్లకు పైబడి పాలించిన బ్రిటిష్ వాళ్ళ నుండి మనకు స్వాతంత్రం లభించింది. నాటి నుండి నేటి వరకు మన దేశం చాలా విషయాలలో అభివృద్ధిని సాధిస్తూనే వస్తున్నది. ఇందులో ముఖ్యంగా జిడిపి పెరుగుదలను సాధించి ప్రపంచంలోనే 5వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. అనేక ఆర్థిక సంస్కరణలను తీసుకురావడం సరళీకరణ విధానాన్ని 1991 నుండి అమలులోకి తీసుకువచ్చి అతివేగంగా పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థల జాబితాలో చేరిపోయింది. పారిశ్రామిక అభివృద్ధిని సాధించింది. సైన్స్ అండ్ టెక్నాలజీ డెవలప్మెంట్లో అనేక విజయాలను సాధించింది. స్పేస్ మిషన్స్ (మేఘాలయన్) మరియు చంద్రయాన్ 1. న్యూక్లియర్ టెక్నాలజీలో పరీక్షలు 1974లో పరీక్షలు చేయడం జరిగింది. రక్షణ వ్యవస్థను పటిష్టపరుచుకుంది. తేజస్ ఫైటర్ జెట్ మరియు అర్జున ట్యాంకులను తయారు చేసుకోగలిగింది. వైద్య ఆరోగ్య వ్యవస్థను పటిష్టపరచుకుంది. పోలియో రహిత భారతదేశంగా గుర్తింపబడింది. వైద్య ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలను ఎయిమ్స్ లాంటి వైద్యశాలను ఏర్పాటు చేసుకోగలిగింది. విద్యా రంగం నందు పెను మార్పులను తీసుకురాగలిగింది. 1947లో 12% గా ఉన్న అక్షరాస్యతను 75 శాతానికి పెంచుకోగలిగింది. సామాజిక రాజకీయ రంగాలలో అభివృద్ధి పథంలో ఉంది. మహిళా సాధికారితను సాధించగలిగింది. **ప్రస్తుత స్వతంత్ర భారతదేశంలో మనం ఎదుర్కొంటున్న సమస్యలు :** లంచగొండితనం, దీనివల్ల ప్రతి చోటా పారదర్శకత లోపిస్తుంది. ఆర్థికపరమైన సమస్యలు పేదరికం, ఆర్థిక అసమానతలు ధనికులు మరీ ధనవంతులుగా పేదలు మరీ పేదవాళ్లుగా మారుతున్నారు. నిరుద్యోగ సమస్య, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఈ సమస్యను ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. **సామాజిక సమస్యలు:** కులాల మధ్య తగాదాలు, లింగ వివక్షకు గురికావడం. వైద్య పరమైన సమస్యలు గనుక చూసుకున్నట్లయితే వైద్య రంగానికి సరియైన నిధుల కేటాయింపు జరగడం లేదననే వాదనలు మనం వింటున్నాం. పర్యావరణ సమస్యలు: ఇందులో ముఖ్యంగా అటవీ సంపద నశించడం వల్ల పర్యావరణ సమతౌల్యం దెబ్బతింటున్నది. రక్షణ సమస్యలు : తీవ్రవాదం దేశం లోపల దేశం బయట నుండి మరి ముఖ్యంగా చెప్పాలంటే ఉత్తర ఈశాన్య ప్రాంతంలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. **సమస్యల సాధనకు తీసుకోవాల్సిన చర్యలు:** ఉద్యోగ అవకాశాల, నైపుణ్య కార్యక్రమాల కల్పన, నైపుణ్యం కోసం ఎప్పటికప్పుడు శిక్షణ తరగతులు నిర్వహించబడాలి. ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇవ్వబడాలి. ఎంటర్ పెన్యూర్ షిప్ స్థాపనకు చొరవ చూపబడాలి. వాటి ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. సంపూర్ణ ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ముఖ్యంగా మహిళలకు, అభివృద్ధికి దిగువగా ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించబడాలి. సంక్షేమ పథకాలు అందించబడాలి. ముఖ్యంగా మహాత్మా గాంధీ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఆర్థిక సహాయం, ఉపాధి గ్యారెంటీ కార్యక్రమాల రూపకల్పన జరగాలి. **సామాజిక సమస్యలు పరిష్కరించబడాలి :** విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టాలి. ఉపాధ్యాయ శిక్షణ తరగతులు నిర్వహించాలి. కనీస అవసరాల కల్పనకు నిధులు కేటాయించబడాలి.డిజిటల్ లెర్నింగ్ ప్రోగ్రామ్స్ అభివృద్ధి పరచి,నాణ్యమైన విద్యను గ్రామీణ ప్రాంతాలలో అందించాలి. **వైద్య సౌకర్యాల కల్పన జరగాలి :** పర్యావరణ సమస్య: సోలార్ సిస్టం పవన విద్యుత్తు సౌకర్యాలను అభివృద్ధి పరచాలి. వినూతన కార్యక్రమాల ద్వారా స్టార్టప్ కంపెనీలను ఏర్పాటు చేయాలి. భారతదేశం స్వాతంత్రం సిద్ధించిన తర్వాత అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించలేదని దానిని అదిగమించి సమగ్ర అభివృద్ధిని సాధించాలి.

-ప్రతాపగిరి శ్రీనివాస్ హనుమకొండ, 7993103924




# వరంగల్ డిసిపి ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపిక...

**● అభినందనలు తెలిపిన ప్రతాపగిరి శ్రీనివాస్ ● జిల్లా అధ్యక్షులు హనుమకొండ మేదరి మహేంద్ర సంఘం**

**అక్షర వేదం/హనుమకొండ :** 2025 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భారత ప్రభుత్వము అత్యుత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు వారి ఉత్తమ సేవలను గుర్తిస్తూ ప్రకటించిన ఇండియన్ పోలీస్ మెడల్ను నల్లమల రవి అడిషనల్ డీసీపీ వరంగల్ అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రకటించడమైనది. శమమమమ నల్లమల రవి ప్రస్తుతం అదనపు డిప్యూటీ కమిషనర్ అడ్మిన్ గా వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో విధులు నిర్వహిస్తున్నారు నల్లమల రవి మహబూబ్నగర్ జిల్లా ఏనుకొండ గ్రామంలో జన్మించి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 1989-91లో ఎంఎస్సీ బాటని పట్టభద్రులై పనుల 1991 లో సివిల్ ఎస్సైగా పోలీస్ శాఖ నందు నియామకం అయినారు.ఎస్సైగా ఉమ్మడి మెదక్ జిల్లాలో శివంపేట,కొల్చారం తోగుట అల్లాదుర్గ్ తూప్రాన్ మునిపల్లి లలో విధులు నిర్వహించినారు. తర్వాత సర్కిల్ ఇన్స్పెక్టర్ గా అమ్రాబాద్,, మిర్యాలగూడ సదాశివపేటలో డీఎస్పీగా స్పెషల్ బ్రాంచ్ సంగారెడ్డి జహీరాబాద్ ఎస్డిపిఓ గా ఆర్టీసీ కరీంనగర్లో వైస్ ప్రిన్సిపల్ గా,అడిషనల్ ఎస్పీగా గద్వాలలో చేసి ప్రస్తుతం అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా విధులు నిర్వహించు చున్నారు. పోలీసు శాఖ నందు వివిధ హెూదాలలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో మతపరమైన సమస్య ఆత్మ ప్రాంతాలలో ప్రతిభావంతో విధులు నిర్వహించడంలో ఎన్నో సంచలనాత్మక కేసులను చేదించినారు. అత్యుత్తమ సేవలు నువ్వు గుర్తించి 2011లో సదాశివపేట ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న సమయంలో స్వర్గీయ డాక్టర్ సి నారాయణ రెడ్డి గారి చేతులమీదుగా మదర్ ఫౌండేషన్ వారి సేవారత్న అవార్డును అందుకున్నారు.2021 వ సంవత్సరంలో పోలీసు సేవ పథకాన్ని కూడా పొందినారు. ఆర్టీసీ కరీంనగర్ 2020 కరోనా సమయంలో కానిస్టేబుల్ ట్రైనింగ్ లో వెయ్యి (1000)మంది ఎస్సీటీపీలకు బేసిక్ ట్రైనింగ్ ను సమర్ధవంతంగా నిర్వహించినారు. పై అధికారుల నుండి ఎన్నో ప్రశంస పత్రాలు పొంది ఉన్నారు.ఈ సందర్భంగా వరంగల్ అడిషనల్ డీసీపీ నల్లమల రవికి శుభాభివందనాలు. ప్రతాపగిరి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు హనుమకొండ జిల్లా మేదరి మహేంద్ర సంఘం పక్షాన అభినందనలు తెలిపారు.



# సత్ఫలితాలను ఇస్తున్న తెలంగాణ మేదరి మహేంద్ర సంఘ శిక్షణా తరగతులు

**● ప్రతాపగిరి శ్రీనివాస్**

**అక్షర వేదం/హనుమకొండ:** తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో వివిధ అనుబంధ సంఘాలకు ఇస్తున్న శిక్షణా తరగతులు మంచి ప్రయోజనం చేకూర్చే విధంగా ఉన్నాయి. ఇటీవల తెలంగాణ మేదర మహేంద్ర సంఘ అనుబంధ సంఘాలైన రాష్ట్ర మహిళా విభాగానికి శ్రీశైలం నిత్యాన్నదాన సత్రంలో నిర్వహించిన శిక్షణా తరగతులకు మరియు హైదరాబాద్ లోని శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్ నాచారం లో తెలంగాణ మేదరి మహేంద్ర సంఘ రాజకీయ చైతన్య వేదిక శిక్షణా తరగతులకు నేను స్వయంగా హాజరై గమనించిన తీరుతెన్నులు చూస్తుంటే... ఇట్టి శిక్షణా శిబిరాలలో ఎంతో అనుభవం గడించిన వారు ఇచ్చిన ఉపన్యాసాలు మన మేదరి జాతిలోని అనుబంధ సంఘాల నాయకులకు, కార్యకర్తలకు, మనకు ఎంతో ప్రయోజనం చేకూర్చే విధంగా ఉన్నాయి. రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా... నల్ల రాధాకృష్ణ గారు ఇచ్చిన ఉపన్యాసంలో అంబేద్కర్ గారు, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ల చైతన్యం, త్యాగం మనం అలవర్చుకొని ముందుకు సాగాలని అప్పుడే మన అణగారి పోతున్న మేదరి జాతి అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తుందని, హక్కుల సాధనలో, రాజ్యాధికారము అందిపుచ్చుకునేందుకు మన మేదరి జాతికి అడుగులు పడతాయని, అది ఒక్కటే కాదు, మన మేదరి జాతి బిడ్డలు విద్యా ఉద్యోగ రంగాలలో ముందు ఉండాలని, సామాజిక సాంస్కృతిక రంగాలలో పెను మార్పును మన జాతి వాళ్లు సంతరించుకున్నప్పుడే నిజమైన చైతన్యం మన మేదర్లలో వచ్చినట్లుగా ఉంటుందని వారన్న మాటలు అమోఘం అద్వితీయం. ఇదే ఒరవడిలో మన రాష్ట్ర అధ్యక్షులు జొరీ గల శ్రీనివాస్ మిగతా అన్ని అనుబంధ సంఘాల అయినా యువజన సంఘం, ఉద్యోగ సంఘం, క్రీడా సాంస్కృతిక విభాగాలు, సోషల్ మీడియా, డాక్టర్స్ అసోసియేషన్, వెదురుపారి శ్రామిక సహకార సంఘం లాంటి అన్ని అనుబంధ సంఘాలకు అనుభవజ్ఞులైన మేధావుల చేత శిక్షణ తరగతులు ఇప్పించడం జరుగుతుందని, ఇట్టి శిక్షణా తరగతులకు ఆయా అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మేదరి సంఘ సభ్యులందరూ హాజరై తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జొ రీ గ ల శ్రీనివాస్ గారు ఆశిస్తున్న రాజకీయ, ఆర్థిక,సామాజిక, విద్యా వైద్య క్రీడా,సాంస్కృతిక రంగాలలో పరిపూర్ణ చైతన్యాన్ని ఈ శిక్షణ తరగతులలో పాల్గొని మన మేదరి జాతి జాతి బిడ్డలందరూ పొందాలని,... నేను రెండు శిక్షణా తరగతులలో పాల్గొని నేను పొందిన మంచి అనుభూతితో, అనుభవంతో తెలంగాణ మేదరి మహేంద్ర అనుబంధ సంఘాల, మేదరి ఆత్మీయ బంధువులందరిని కోరుకుంటున్నాను.



-మీ ప్రతాపగిరి శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం 530/2014

## నాణ్యత లేకుండ వేసిన రోడ్డు చెల్ల చెదురౌతున్న డాంబర్

**- కాంట్రాక్టర్ పై జరిమాన విధించాలి**

**అక్షర వేదం/కాటారం, ఆగష్టు 14:** మండల పరిధిలోని ధన్వాడ మీదుగా గోపాల్పూర్ వైపు వేసిన డంబార్ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని కాంట్రాక్టర్ల లాభాల కోసమే నిర్మించినట్లుగా స్పష్టంగా కనబడుతున్నదని లక్షలు వెచ్చించి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వేసిన రోడ్డు ప్రజాధనాన్ని దుర్వినియోగం పాలయిందన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వలన అటుగా వెళుతున్న ఇసుక ట్రాక్టర్ల తాకిడికి రోడ్లు నాశనం అవుతున్నాయని నాసిరకంగా వేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారులు మాత్రం పర్యవేక్షణ చేయకుండా కాంట్రాక్టర్లకు లాభం చేకూరే విధంగా వాళ్లతో కుమ్మక్కయ్యారని నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో



ఏం జరుగుతుందో అర్థం కాకుండా ఉందని ప్రజా ధనం ప్రభుత్వ ఆస్తులు అధికారులకు లెక్క లేకుండా పోతుందని తక్షణమే సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ గారు పర్యవేక్షణ చేసి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వేసిన నాసిరకం రోడ్డు నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని తక్షణమే కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని పూర్తి బాధ్యత అధికారులు వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరీ శ్రీకాంత్, మండల కమిటీ సభ్యుడు గుమ్మడి తిరుపతి, పాల్గొన్నారు.



## హమాలీ సంఘము తరుపున సన్మానం

**అక్షర వేదం/కాటారం, ఆగష్టు 14:** కాటారం మండలం రేగులాగూడెం గ్రామ పంచాయతీ దేవరాంపల్లి లో, హమాలీ సంఘం సభ్యులు భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్‌కిసాన్ అధ్యక్షులు వొన్న వంశీవర్ధన్ కాటారం మండల ఎ ఎమ్ సి డైరెక్టర్ పిల్లమరి రమేష్, లకి మర్యాద పూర్వకంగా కలిసి వారికి సమస్యలను తెలిపి వారికీ పులగచ్చులు ఇచ్చి ఘనంగా శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో హమాలీ సంఘం సభ్యులు కల్వపెల్లి బుచ్చయ్య, సమ్మయ్య, ప్రవీణ్, బట్టి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుట్టుగా సచిన్ కుమారుడి నిశ్చితార్థం..!



భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ ఓ ఇంటివాడు కాబోతున్నాడా.. ఇన్ ఫాక్ట్ ఆ దిశగా తొలి అడుగు వేసేశాడా.. మీడియాలో ఇందుకు సంబంధించిన ఒక అంశం హల్చల్ చేస్తోంది. తాజాగా ఒక ప్రైవేట్ కార్యక్రమంలో అర్జున్ నిశ్చితార్థం జరిగిందని కథనాలు వెలువడ్డాయి. వ్యాపారవేత్తల కుటుంబానికి చెందిన సానియా చందోక్ అనే యువతితో అర్జున్ ఎంగేజ్మెంట్ జరిగిందని సోషల్ మీడియాలో కోడై కూస్తోంది. సానియాతో అర్జున్ ఉన్న ఫోటోలను షేర్ చేస్తూ పలువురు కంగ్రాట్స్ చెబుతున్నారు. అయితే దీనికి సంబంధించి అటు టెండూల్కర్ ఫ్యామిలీ కానీ, ఇటు చందోక్ ఫ్యామిలీ గానీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ముంబైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలే ఈ సానియా.. వీళ్లకు చాలా వ్యాపారాలు ఉన్నాయి. హాస్పిటాలిటీ, ఫుడ్ ఇండస్ట్రీలో సంస్థలు ఉన్నాయి. ప్రముఖ కాంటినేంటల్ హోటల్, బ్రూక్లీన్ క్రీమరీ సంస్థలను ఈ కుటుంబమే నిర్వహిస్తోంది. ఇక అర్జున్ తోపాటు అతని సోదరి సారాతో సానియా కలిసి ఉన్న ఫోటోలను నెటిజన్లు సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేస్తూ, కంగ్రాట్స్ చెబుతున్నారు. ఏదేమైనా త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ది గ్రేట్ సచిన్ కొడుకైనప్పటికీ, అర్జున్ కెరీర్ అంతంతమాత్రంగానే నడుస్తోంది. 26వ పడిలో ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అంతర్జాతీయంగా అరంగేట్రం చేయలేదు. నిజానికి ఐపీఎల్లోనే తను ఏమీ నిరూపించుకోలేదు. మెగా టోర్నీలో ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నాడు. బేసిగ్గా లెఫ్టార్మ్ పేసర్ అయినప్పటికీ, బ్యాటింగ్ కూడా చేయగలడు. 2023లో ముంబై తరపున అరంగేట్రం చేసిన అర్జున్.. ఆ సీజన్ లో నాలుగు మ్యాచ్ లే ఆడి నిరాశపర్చాడు. ఆ తర్వాత సీజన్ కు తనను ముంబై రిటైన్ చేసుకోగా, కేవలం ఒక్క మ్యాచ్ లోనే ఆడి వికెట్ లెస్ గా నిలిచాడు. ఇక 2025లో తనను తిరిగి ముంబై జట్టే రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. ముంబై టీమ్ మెంటార్ గా సచిన్ ఉండటంతోనే అర్జున్ ను ఆ జట్టు కొనుగోలు చేసిందనే చర్చ కూడా ప్రచారంలో ఉంది. ఇక డొమెస్టిక్ క్రికెట్ లో గోవాకు ఆడే అర్జున్.. 17 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ల్లో 37 వికెట్లు తీశాడు. 532 పరుగులు కూడా సాధించాడు. అలాగే 24 టీ20లు ఆడి 27 వికెట్లతో పాటు 119 పరుగులు కూడా చేశాడు. అలాగే 18 లిస్ట్ ఏ (వన్డే)లు ఆడి, 25 వికెట్లు తీశాడు. 102 పరుగులు చేశాడు. తన ఆటను చూస్తే, సమీప భవిష్యత్తులో టీమిండియాకు ఆడే అవకాశం లేదని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## చెన్నై సూపర్ కింగ్స్ చాలా లక్కీ: ఏబీ డివీలియర్స్

సౌతాఫ్రికా యువ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ ఆస్ట్రేలియాపై సూపర్ సెంచరీ సాధించాడు. ఆస్ట్రేలియా వేదికగా మరారా క్రికెట్ గ్రౌండ్‌లో ప్రత్యర్థి జట్టుతో జరుగుతున్న రెండో టీ20లో ఈ సఫారీ కుర్రాడు అద్భుతంగా ఆడాడు. కేవలం 41 బంతుల్లోనే తన కెరీర్ లో తొలి సెంచరీ నమోదు చేసి ఔరా అనిపించాడు. బ్యాటింగ్‌కు దిగిన మొదటి 25 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన.. బ్రెవిస్ ఆ తర్వాత ఆడిన తక్కువ బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. మొత్తంగా 56 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో చెలరేగి 125 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ సెంచరీ తో తాను ఒక స్టార్ బ్యాటర్ అని నిరూపించుకుంటూ డెవాల్డ్ బ్రెవిస్. అయితే ఈ సఫారీ కుర్రోడు బ్యాటింగ్ కు ఫిదా అయిన దిగ్గజ బ్యాటర్ ఏబీ డివిలియర్స్ ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశాడు. ఈ యువ క్రికెటర్ పై ప్రశంసలు కురిపిస్తూనే ఇతడిని ఐపీఎల్ వేలంలో వదిలేసిన జట్లకు చురకలు అంటించాడు. కాంట్రాక్ట్ ను వదులుకున్న 9 ఐపీఎల్ జట్టు వారి దురదృష్టకరమని అన్నాడు. కేవలం చెన్నై సూపర్ కింగ్స్ జట్టు చాలా లక్కీ అని డివిలియర్స్ పేర్కొన్నాడు. వేలంలో డివాల్డ్ బ్రెవిస్ ని తీసుకోవడానికి ఐపీఎల్ లోని ఇతర జట్టుకు కూడా అవకాశం వచ్చిందని డివిలియర్స్ అన్నాడు. కానీ అతనిపై ఎవరు ఆసక్తి చూపకపోవడంతో చెన్నై సూపర్ కింగ్స్ అతడిని వేలంలో కొనుగోలు చేసింది. అయితే అతను ఐపీఎల్ లో పెద్ద మాస్టర్ అయ్యే అవకాశం ఉందని ఏబీ డివిలియర్స్ తన ఎక్స్ ఖాతాలో చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ గత 18వ ఎడిషన్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు దారుణంగా విఫలమైంది. అయితే ఆ జట్టులో బ్రెవిస్ ఒక వరంలా దొరికాడు. జూనియర్ ఎబి డివిలర్స్ గా అతనికి పేరు ఉంది. మెగా ఆక్షన్ లో ఒక్క జట్టు కూడా తనపై ఆసక్తి చూపలేదు. కానీ ఐపీఎల్ 2025 సీజన్ మధ్యలో బ్రెవిస్ ను చెన్నై తీసుకొని పెద్ద జాక్పాట్ కొట్టేసింది. ఆ సీఎస్కే జట్టులో చేరినప్పటి నుంచి ఈ దక్షిణ ఆఫ్రికా యువ క్రికెటర్ చెలరేగి ఆడడం మొదలెట్టాడు. అదే ఫామ్‌ను ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్ లోనూ కొనసాగిస్తున్నాడు బ్రెవిస్.

# లక్నో జట్టును రూ. 7,090 కోట్లకు కొంటే పిచ్చోడిలా చూశారు



## లక్నో జట్టు ఓనర్ సంజీవ్ గోయెంకా



ఐపీఎల్ 2022 సీజన్‌కు ముందు లక్నో సూపర్ జెయింట్స్‌ను రూ. 7090 కోట్లకు కొనుగోలు చేసినందుకు అందరూ తనను పిచ్చోడిలా చూశారని ఆ జట్టు ఓనర్ సంజీవ్ గోయెంకా అన్నారు. కానీ ప్రస్తుతం ఆ జట్టు విలువ రూ. 13,147 కోట్లకు చేరిందని చెప్పారు. ది హండ్రెడ్ లీగ్‌లో కూడా తాను కొనుగోలు చేసిన ఫ్రాంచైజీ విలువ ఇలానే పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐపీఎల్ 2022 సీజన్‌కు ముందు బీసీసీఐ కొత్త రెండు జట్ల కోసం టెండర్లు ఆహ్వానించగా.. సంజీవ్ గోయెంకా రూ. 7090 కోట్లకు బిడ్ వేసి లక్నో టీమ్‌ను దక్కించుకున్నాడు. మరోవైపు గుజరాత్ టైటాన్స్‌ను సీవీసి క్యాపిటల్స్ అనే సంస్థ రూ. 5,625 కోట్లకే కొనుగోలు చేసింది. లక్నో అదనంగా రూ. 1500 కోట్లు ఖర్చు చేయడంపై అప్పట్లో చాలా మంది విమర్శలు గుప్పించారు. ఆ తర్వాత నాలుగు సీజన్లు ఆడిన లక్నో.. రెండు సార్లు ప్లేఆఫ్స్ చేరింది. అనంతరం సంజీవ్ గోయెంకా తన ఫ్రాంచైజీ సామ్రాజ్యాన్ని విస్తరించారు. సౌతాఫ్రికా 20 లీగ్‌లో డర్బన్ సూపర్ జెయింట్స్, హండ్రెడ్ లీగ్ మాంచెస్టర్ ఒరిజనల్స్ జట్టును కొనుగోలు చేశారు. ఫుట్‌బాల్ లీగ్‌లోనూ సంజీవ్ గోయెంకా పెట్టుబడి పెట్టారు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో గోయెంకా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.'ఐపీఎల్‌లో లక్నో జట్టును రూ. 7090 కోట్లకు కొనుగోలు చేసినప్పుడు ఈ ప్రపంచం నన్ను పిచ్చోడిలా చూసింది. కానీ మూడేళ్లలో ఆ జట్టు విలువ రూ. 13,147 కోట్లకు పెరిగింది. ఐపీఎల్ వంటి టోర్నీ ప్రపంచంలో మరెక్కడా లేదు. హండ్రెడ్ లీగ్ కూడా ఇదే విధంగా ఆదరణ పొందుతుంది. ఆ నమ్మకం నాకుంది. ఇది కేవలం క్రీడతోనే కాకుండా, ఫార్మాట్‌తో పాటు ముఖ్యంగా జట్టుతో ఒక మానసిక బంధాన్ని ఏర్పరుచుకోవడం. అయితే ఇది రాత్రికి రాత్రి జరగదు. ఐపీఎల్ ఈ స్థాయికి చేరుకోవడానికి 18 ఏళ్లు పట్టింది.'అని సంజీవ్ గోయెంకా చెప్పుకొచ్చాడు. ది హండ్రెడ్ లీగ్‌లోని మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టులోని 70 శాతం వాటాను రూ. 855 కోట్లకు సంజీవ్ గోయెంకా కొనుగోలు చేశారు. దాంతో ఆ జట్టు పేరును మాంచెస్టర్ సూపర్ జెయింట్స్‌గా మార్చనున్నారు.

## వన్డేలకు రోహిత్ శర్మ రిటైర్మెంట్

# పలకనున్నాడా..?



ఇదివరకే టెస్టులు, టీ20ల నుంచి రిటైరైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా వన్డేల నుండి రిటైర్మెంట్ తీసుకోబోతున్నారా తాజా నివేదికలో విషయాలు అభిమానుల్లో ప్రశ్నల్ని రేకెత్తించాయి. ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు కెప్టెన్లుగా వ్యవహరించారు, ఇప్పుడు వారు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. టీ20, టెస్టుల తర్వాత ఇక వన్డే జట్టు పగ్గాలు కూడా యువ ఆటగాళ్ల చేతుల్లోకి వెళ్తాయని రిపోర్ట్ చెబుతోంది. రోహిత్- కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్ తరువాత రిటైర్మెంట్ ప్రకటిస్తారని ఇప్పటివరకూ అంతా భావించారు. టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు, రోహిత్- విరాట్ కోహ్లీ ఒక వారం వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ టెస్టులకు వీడ్కోలు పలికారు. దాంతో యువ జట్టు శుభ్‌మాన్ గిల్ సారథ్యంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లి సత్తా చాటింది. అంతగా అనుభవం లేని ఆటగాళ్లు జట్టులో ఉన్నా సిరీస్ ను 2-2తో డ్రా చేసుకుంది. భారత తదుపరి టోర్నమెంట్ ఆసియా కప్, కాగా సెప్టెంబర్‌లో టీ20 ఫార్మాట్‌లో ఇది నిర్వహిసస్తారు. టీమిండియా తదుపరి వన్డేలు ఆస్ట్రేలియాతో ఉన్నాయి. ఇది అక్టోబర్‌లో షెడ్యూల్ చేశారు. తాజా ఓ మీడియా నివేదిక ప్రకారం, ఈ సిరీస్ వీరిద్దరికీ చివరి వన్డే సిరీస్ అవుతుంది. .మీడియా నివేదికలో, %దీజజ×% వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటన తర్వాత కూడా జట్టులో కొనసాగాలనుకుంటే, వీరిద్దరూ విజయ్ హజారే ట్రోఫీలో ఆడాల్సి ఉంటుంది. డిసెంబర్ చివరిలో ఈ ట్రోఫీ ప్రారంభమవుతుంది.ఇద్దరూ ఈ సంవత్సరం ప్రారంభంలో రంజీ ట్రోఫీ మిగిలిన మ్యాచ్‌లలో ఆడారు. టెస్ట్‌లో పేలవమైన ప్రదర్శన తర్వాత, %దీజజ×% అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడని సమయంలో ఆటగాళ్లు దేశవాళీ టోర్నమెంట్‌లను మిస్ చేయకూడదని నిర్ణయించడమే అందుకు కారణం. ఇందులో కూడా రోహిత్ శర్మ, కోహ్లీలు అంతగా రాణించలేదు. ఈ క్రమంలో ఇద్దరూ కీలకమైన ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు కొన్ని రోజుల ముందు వారం రోజుల వ్యవధిలో రిటైర్మెంట్ తీసుకున్నారు.ఆ నివేదికలో పేర్కొన్న సమాచారం ప్రకారం, ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు భారత క్రికెట్‌కు రెండు దశాబ్దాలుగా ఎంతో చేశారు. కానీ ఇప్పుడు యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించడం, అదే సమయంలో వయసు మీద పడిన.. ప్రదర్శన బాగోలేని వారిని జట్టు నుంచి తప్పించడమై సరైన నిర్ణయమని సెలెక్టర్లు భావిస్తున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేయాలంటే ఇలాంటి నిర్ణయాలు తప్పవని సన్నాహాలు చేస్తున్నారు. ఈ నివేదిక ప్రకారం, రోహిత్ శర్మ, కోహ్లీ రెండేళ్ల తరువాత జరగనున్న వన్డే ప్రపంచ కప్ జట్టు కూర్పులో సెట్ అవ్వరు. అంటే వారు ఆస్ట్రేలియాతో సిరీస్ తో పాటు దేశవాళీలో ఆడి రాణిస్తేనే వన్డే వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకుంటారు. లేనిపక్షంలో రిటైర్మెంట్ ప్రకటించాలని మేనేజ్ మెంట్ నుంచి వారికి సంకేతాలు వెళ్లినట్లు సమాచారం. నివేదికలో, వర్గాల సమాచారం ప్రకారం, రోహిత్ శర్మ కోరుకుంటే, అతను కెప్టెన్‌గా ఆస్ట్రేలియాలో తన వన్డే కెరీర్‌ను ముగించవచ్చు. ఇద్దరూ టెస్ట్, టీ20లలో కూడా తమ చివరి మ్యాచ్‌ను కలిసి ఆడారు. ఇద్దరూ చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఆడారు, ఇందులో భారత్ విజయం సాధించింది.వన్డే క్రికెట్ ప్రపంచ కప్ 2027 అక్టోబర్ నుండి నవంబర్ మధ్య దక్షిణాఫ్రికా, నమీబియా మరియు జింబాబ్వేలలో నిర్వహించబడుతుంది. విరాట్ నవంబర్ 5న 37 సంవత్సరాలు పూర్తి చేసుకుంటాడు. 2027 ప్రపంచ కప్ నాటికి అతనికి 39 ఏళ్లు వస్తాయి. రోహిత్ శర్మ గత ఏప్రిల్ 30న తన 38వ పుట్టినరోజు జరుపుకున్నాడు, అతను 2027 నాటికి 40 సంవత్సరాలు పైబడతాడు.

## లియాండర్ పేస్ తండ్రి కన్నుమూత



హాకీ దిగ్గజం, ప్రముఖ టెన్నిస్ ప్లేయర్ లియాండర్ పేస్ తండ్రి వేస్ పేస్ (80) కన్నుమూశారు. ఆగస్టు 12న తీవ్ర అనారోగ్యంతో కోల్‌కతాలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నట్టు సమాచారం. 1972 ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత హాకీ జట్టులో వేస్ పేస్ సభ్యుడిగా ఉన్నారు. కుమారుడు లియాండర్ పేస్ టెన్నిస్‌లో అద్భుత విజయాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నారు. తుదిశ్వాస విడిచిన వేస్ పేస్ 1972 ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలుచుకున్న భారత హాకీ సభ్యుడు. వెస్‌కు గత ఏప్రిల్‌లో 80 ఏళ్లు నిండాయి. మాజీ హాకీ దిగ్గజాన్ని కోల్పోవడంతో క్రీడా ప్రపంచం విచారంలో మునిగిపోయింది. హాకీతో పాటు, అతను క్రికెట్, ఫుట్‌బాల్ , రగ్బీ కూడా ఆడాడు. అద్భుతమైన క్రీడా వృత్తికి అతీతంగా మార్గదర్శకుల్లో ఒకరిగా వెస్‌ను అభిమానులు గుర్తుంచుకుంటారు. గోవాలో జన్మించినప్పటికీ, ఆయన తన జీవితంలో ఎక్కువ భాగం కోల్‌కతాలో గడిపాడు. తన క్రీడా జీవితం తర్వాత అతడు స్పోర్ట్స్ మెడిసిన్ చదివాడు. అతడు స్పోర్ట్స్ అడ్మిన్‌స్ట్రేషన్‌లో కూడా పనిచేశాడు. అతడి ముఖ్యమైన సేవలలో ఒకటి డోపింగ్ నిరోధక అధికారిగా భారత క్రికెట్ నియంత్రణ మండలి లో ఉంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ డేవిస్ కప్ జట్టుతో కూడా అతడు పనిచేశాడు. 1996-2002 వరకు రగ్బీ ఫుట్‌బాల్ యూనియన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా కూడా పనిచేశాడు. ఏథెన్స్ 2004 ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టుకు జట్టు వైద్యుడిగా కూడా పనిచేశాడు. ముఖ్యంగా, వెస్ కుమారుడు లియాండర్ కూడా 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో కాంస్యం గెలుచుకున్నాడు."నిజమైన క్రీడా దిగ్గజం డాక్టర్ వెస్ పేస్ మరణించారు. మైదానంలో, వెలుపల ఆయన సాధించిన విజయాలు తరతరాలకు స్ఫూర్తినిచ్చాయి. 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్ కాంస్య విజేత జట్టు సభ్యుడిగా, ఆయన భారతదేశం గర్వపడేలా చేశారు.

## మా టీం స్వార్థంతోనే ఆడుతుంది

**• పాకిస్తాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్**



వెస్టిండీస్‌తో జరిగిన కీలకమైన మూడో వన్డేలో పాకిస్తాన్ జట్టు ఘోర పరాజయం పాలైంది. 200 పరుగులకు పైగా భారీ తేడాతో ఓటమిని చవిచూడటంతో, మాజీ క్రికెటర్ల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాకిస్తాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ ఈ ఓటమిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా జట్టులో ఆటగాళ్ల వ్యక్తిగత ప్రయోజనాల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. వెస్టిండీస్‌తో పేలవమైన ప్రదర్శన కనబరిచిన పాకిస్తాన్ జట్టుపై అక్తర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "మా కాలంలో మేమంతా ఒక జట్టుగా ఆడేవాళ్లం. దేశం కోసం గెలవడానికి ప్రయత్నించేవాళ్లం. ఒకరిపై ఆధారపడకుండా అందరూ తమ వంతు కృషి చేసేవాళ్లు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గత 10-15 ఏళ్లుగా ఆటగాళ్లు కేవలం తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఆడుతున్నారు. వారి సగటును పెంచుకోవడానికి మాత్రమే చూస్తున్నారు" అని అక్తర్ ఘాటుగా విమర్శించారు. "మీరు దేశం కోసం మ్యాచ్‌లు గెలవాలనే తపన చూపించాలి. ఇప్పటికైనా మీరు మారాలి. పరిస్థితులకు అనుగుణంగా ఆడడం నేర్చుకోవాలి. బంతి బాగా కదులుతున్నప్పుడు జాగ్రత్తగా ఆడాలి. మీరు వచ్చి ఆడే పిచ్ అది కాదు. ఆ పిచ్‌ను మీరు ఎక్కడికీ తీసుకెళ్లలేరు" అంటూ పాక్ బ్యాట్స్‌మెన్‌ల ఆటతీరును ఎత్తిచూపారు. ఈ మ్యాచ్‌లో పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ డకౌట్ కాగా, బాబర్ అజామ్ కేవలం 9 పరుగులకే అవుట్ అయ్యారు. దీంతో పాకిస్తాన్ జట్టు కేవలం 92 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఈ ఓటమితో వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో కోల్పోయింది. అయితే, అంతకుముందు జరిగిన టీ20 సిరీస్‌ను పాకిస్తాన్ గెలుచుకోవడం గమనార్హం.

# తనస్టైల్‌తో అదరగొట్టిన కూలీ

## విలనిజం పండించిన అక్కినేనినాగార్జున -కథ కన్నా..కథనంతో సాగించిన తీరు అద్భుతం

రజనీకాంత్ సినిమా అంటే హైప్ సర్వసాధారణం. దానికి తోడు 'కూలీ' సినిమాలో విలన్‌గా చేసింది నాగార్జున. వీరిద్దరితోపాటు అమిర్‌ఖాన్, ఉపేంద్ర స్పెషల్ ఎట్రాక్షన్. ఇక తలైవా సినిమా అంటే అనిరుథ్ మ్యూజిక్‌లో ఏ రేంజ్‌లో రెచ్చిపోతాడో తెలిసిందే. ముఖ్యంగా బ్లాక్‌బస్టర్స్ ఖైదీ, విక్రమ్, లియోల తర్వాత లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా. అన్నింటినీ మించి రజనీకాంత్‌ని లోకేష్ కనకరాజ్ డైరెక్ట్ చేసిన తొలి సినిమా. ఈ కారణాలు చాలు... 'కూలీ'పై అంచనాలు పెరగడానికి. ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'కూలీ' గురువారం థియేటర్లలోకి అడుగుపెట్టాడు. రజనీకనపిస్తే చాలు...కథ ఎలా ఉన్నా అభిమానులు సినిమా చూస్తారు. సైమన్(అక్కినేని నాగార్జు) పేరు మోసిన స్మగ్లర్. విశాఖ షిప్‌యార్డ్‌ని అడ్డాగా చేసుకొని తన కార్యకలాపాలు కొనసాగిస్తుంటాడు. స్మగ్లగూడ్స్, బంగారం ఇల్లీగల్‌గా ఎగుమతీ, దిగుమతులు అతని వృత్తి. అతని అనుంగు అనుచరుడు దయాళ్(సౌబిన్ షాహిర్). సైమన్ ఇల్లీగల్ యాక్టివిటీస్ అన్నీ ఇతని కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. మహాక్రూరుడు. ఇదిలావుంటే.. మరణించిన జంతువుల క్రిమేషన్ కోసం రాజశేఖర్(సత్యరాజ్) ఓ ఎలక్ట్రిక్ ఛైర్‌ని తయారు చేస్తాడు. ఇలాంటి ఛైర్ కారణంగా మంచితోపాటు– చెడు కూడా జరిగే అవకాశం ఉందంటూ ప్రభుత్వ ప్రతినిధులు అభిప్రాయపడతారు. దాంతో ఆ ఛైర్‌ని మార్కెట్‌లోకి తెచ్చేందుకు గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వదు. తన శ్రమంతా వృధా అయిపోతుందనుకొని రాజశేఖర్ బాధపడుతున్న సమయంలో అతనికి సైమన్ నుంచి కబురు వస్తుంది. తాను చంపిన శవాలను బూడిద చేసేందుకు ఆ ఛైర్ కావాలంటాడు సైమన్. సహకరించపోతే కూతుళ్లను చంపుతానని బెదిరిస్తాడు. దాంతో కుటుంబం కోసం తప్పక





సైమన్‌తో చేయి కలుపుతాడు రాజశేఖర్. సైమన్ చంపిన శవాలను ఆ కుర్చీ సహాయంతో బూడిద చేస్తుంటాడు. తన కుమార్తె ప్రీతి(శ్రుతిహాసన్) రాజశేఖర్‌కు ఈ విషయంలో సహాయం చేస్తుంటుంది. ఇదిలావుంటే.. ఉన్నట్టుండి రాజశేఖర్ మరణిస్తాడు. ఆ మరణవార్త విన్న రాజశేఖర్ ప్రాణస్నేహితుడు దేవా(రజనీకాంత్) షాక్ అవుతాడు. రాజశేఖర్‌ది సహజ మరణం కాదని, అతన్ని కొట్టి చంపారని దేవాకు తెలుస్తుంది. అంతేకాక, రాజశేఖర్ కుమార్తెలు ముగ్గురూ కూడా ప్రమాదంలో ఉన్నారని దేవాకు తెలుస్తుంది. దాంతో తన స్నేహితుడి పిల్లలకు దేవా అండగా నిలుస్తాడు. అసలు రాజశేఖర్‌ని చంపిందెవరు? రాజశేఖర్ పిల్లల్ని దేవా ఎలా కాపాడాడు? అసలు ఈ దేవా ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. ఒక సాధారణ కథా వస్తువుకు, చక్కని కథనాన్ని జోడించి, జనరంజకంగా చెప్పడానికి ప్రయత్నించాడు దర్శకుడు లోకేష్ కనకరాజ్. ప్రథమార్ధం ఆడియన్స్ ముందు కొన్ని ప్రశ్నలుంచి, ద్వితీయార్థంలో ఆ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుకుంటూ సినిమాను ముగించాడు. రజనీకాంత్ క్యారెక్టరైజేషన్ నెక్ట్స్‌లెవల్లో డిజైన్ చేశారు లోకేష్. తనది కాని సమస్యలోకి ఎంటరై, ప్రమాదాలతో ఆడుకుంటూ.. రాజశేఖర్(సత్యరాజ్) కుమార్తెలను కాపాడుకుంటూ వెళ్తున్న దేవాను మనం ఫస్టాఫ్‌లో చూస్తాం. సెంకాడాఫ్‌కు వచ్చే సరికి అసలది తన సమస్యే అని తెలుస్తుంది. అదేంటనేది ఈ కథలో కీ పాయింట్. అయితే.. సినిమాలోని కొన్ని సన్నివేశాలు కృతకంగా అనిపించినా...మొత్తం సినిమా అయితే ఆకట్టుకునేలాగే ఉంది. దేవాగా రజనీకాంత్ నటనకు అభిమానులు ఉర్రూతలూ గిపోవడం ఖాయం. పవర్‌ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో మరోవైపు ఎమోషన్స్‌తో అదరగొట్టేశారు సూపర్‌స్టార్. ముఖ్యంగా ఫ్లాష్‌బ్యాక్ యాక్షన్ సీక్వెన్స్‌లో వింటేజ్ తలైవాను చూసి తమిళ జనం ఊగిపోవడం ఖాయం. ఇక విలన్ సైమన్‌గా నాగార్జున ఆకట్టుకున్నారు. అందరికీ తెలిసిన ఈ పాయింట్‌కు బలమైన పాత్రలను జోడించి.. కథను మలుపులు తిప్పి.. సాంకేతిక హంగులు జోడించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన దేవా ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ను సింపుల్‌గా మాటలతో సరిపెట్టేయడం నిరుత్సాహపరుస్తుంది. ఇక సైమన్ (కశగశసిషశ) పాత్రను ముగించిన తీరు.. చాలా సింపుల్‌గా తేల్చిపారేశారు. పతాక ఘట్టాల్లో దాహాగా ఆమిర్ పాత్రను పరిచయం చేసిన తీరు ఆకట్టుకున్నా.. 'విక్రమ్'లో రోలెక్స్ పాత్రతో పోల్చి చూసినప్పుడు ఆ స్థాయి ఎలివేషన్‌ను తాకలేకపోయింది.టైటిల్ పాత్రలో రజనీకాంత్ ఆద్యంతం అలరిస్తారు. తన వయసుకు తగ్గ పాత్రలోనే కనిపిస్తూ.. ఎక్కడా తనలోని స్టైల్‌ను, గ్రేస్‌ను మిస్ చేయకుండా ప్రేక్షకుల్ని మెప్పించే ప్రయత్నం చేశారు. ఆయన్ని ఢీ కొట్టే ప్రతినాయకుడిగా, విలన్ సైమన్ పాత్రలో నాగార్జున జీవించేశారు.


# పరదా సినిమా అందరినీ అకట్టుకుంటుంది

## నటి అనుపమా పరమేశ్వరన్ విశ్వాసం

'పరదా' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి అనుపమ పరమేశ్వరన్. ఆమె ప్రధానపాత్రలో ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అనుపమ తన కెరీర్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు తాను ఎంతో మారినట్లు– చెప్పారు. ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. ఒక్కోసారి హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు చాలా ఎదుర్కొన్నాను. వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరు అని అంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని అడిగితే యాటిట్యూడ్ ఉందని అంటారు. గతంలో ఇలాంటివి నేను ఎన్నో చూశాను. ఉదయం 7 గంటలకల్లా రెడీ అయితే.. 9.30 వరకు చిత్రీకరణ ప్రారంభించరు. కో స్టార్స్ ఆలస్యంగా వస్తారని తెలిసినా.. నేను మాత్రం ఏడు గంటలకల్లా సిద్ధంగా ఉండాలి. వాళ్ల కోసం గంటన్నర ఎదురుచూడాలి. ఇదే విషయాన్ని టీ–మ్‌ను అడిగితే పొగరు ఎక్కువైంది అని అంటారు. అలా ఎవరైనా అంటే ఒకప్పుడు బాధపడేదాన్ని.. ఇప్పుడు పట్టించుకోవడం మానేశాను అన్నారు. ఆ గంటన్నరలో సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించుకోవచ్చు. ఇదే విషయం దర్శకనిర్మాతలతో చెబితే 'నా డబ్బులు కదా నీకెందుకు' అంటారు. ఒకవేళ ఇదే విషయం హీరోలు చెబితే వాళ్లకు ఇలాంటి సమాధానం చెప్పరు. ఇండస్ట్రీలో మాత్రమే కాదు.. బయట కూడా ఇదే పరిస్థితి ఉంది. మహిళలను ఇలానే చూస్తారని అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. 'పరదా' కచ్చితంగా హిట్ కావాలని తాను కోరుకుంటు–న్నట్లు– చెప్పారు. కమర్షియల్‌గా హిట్ అయితేనే భవిష్యత్తులో ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తాయని అన్నారు.



# మృణాల్ కి కౌంటర్ ఇచ్చిన బ్యూటీ



మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం తెలుగుతో పాటు హిందీ ఇతర భాషల్లోనూ వరుస సినిమాలు చేయడం వల్ల బిజీ హీరోయిన్‌గా పేరు సొంతం చేసుకుంది. సుదీర్ఘ కాలం పాటు ఇండస్ట్రీలో స్ట్రగుల్స్ ఎదుర్కొన్న మృణాల్ ఠాకూర్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. సోషల్ మీడియాలో ఆమె రెగ్యులర్‌గా ఏదో ఒక కారణం వల్ల వివాదాస్పదం అవుతూనే ఉంటుంది. తాజాగా మృణాల్ ఠాకూర్ గతంలో చేసిన ఒక వ్యాఖ్య కారణంగా తీవ్రంగా విమర్శలు ఎదుర్కొంటూ వార్తల్లో నిలుస్తోంది. దాదాపు పదేళ్ల క్రితం మృణాల్ ఒక కార్యక్రమంలో భాగంగా అర్జిత్ తనేజాతో మాట్లాడుతున్న సమయంలో కండలు తిరిగిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటావా అంటూ ప్రశ్నించింది. అదే సమయంలో ఆమె బిపాసా ను బాడీ షేమింగ్ చేసింది. సొంత బ్రాండ్ ఉన్న సచిన్ కాబోయే కోడలు బాడీ షేమింగ్ వ్యాఖ్యలతో మృణాల్ వివాదాస్పదం ఆ సమయంలో మృణాల్ కి పెద్దగా ఫేమ్ లేదు, ఆ వ్యాఖ్యలను జనాలు పెద్దగా పట్టించుకోలేదు. ఎప్పుడైతే ఆమెకు ఫేమ్ వచ్చిందో, ఎప్పుడైతే ఆమె సినిమాలు జనాల్లోకి వస్తున్నాయో అప్పటి నుంచి బిపాసా గురించి మృణాల్ చేసిన వ్యాఖ్యలు సైతం మళ్లీ వార్తల్లోకి రావడం మొదలు అయింది. జనాలు ఆమె యొక్క వ్యాఖ్యలను తిరిగి షేర్ చేయడం ద్వారా వివాదాస్పదం అయింది. ఒక అమ్మాయి అయ్యి ఉండి మరో అమ్మాయి గురించి అలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు కరెక్ట్ అంటూ విమర్శలు చేసిన వారు చాలా మంది ఉన్నారు. బిపాసా వంటి స్టార్ హీరోయిన్, ఆమె ఫిజిక్ ఎంతో మందికి ఆదర్శంగా ఉంటుంది. అలాంటి హీరోయిన్‌ను ఎలా మీరు బాడీ షేమింగ్ చేస్తారు అంటూ ట్రోల్స్ మొదలు అయ్యాయి. బిపాసా సోషల్ మీడియా పోస్ట్ వైరల్ మృణాల్ వ్యాఖ్యల గురించి ఇన్ని సంవత్సరాలు పట్టించుకోని బిపాసా ఎట్టకేలకు స్పందించింది. బాడీ షేమింగ్ గురించి మృణాల్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ అన్నట్లుగా బిపాసా సోషల్ మీడియా ద్వారా స్పందించింది. బలమైన మహిళలు ఒకరిని ఒకరు ప్రోత్సహించుకుంటారు, అందమైన స్త్రీలు మనం బలంగా ఉండాలి అనుకుంటారు.

# ఇద్దరు హీరోల చిత్రం వార్-2

## హృత్రిక్‌తో పోటీపడి నటించిన ఎన్టీఆర్

ఈ ఏడాది ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారతీయ సినిమాల్లో 'వార్ 2' ఒకటి. హృత్రిక్ రోషన్ సినిమా అయినా, ఎన్టీఆర్ ఉండడంతో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్; స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన ఈ ఫ్రాంఛైజీలోకి ఎన్టీఆర్; రావడంతో తెలుగు వారికి మరింత ప్రత్యేకంగా మారింది. అత్యంత భారీ చిత్రం 'బ్రహ్మాస్త్ర తర్వాత అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ అద్భుతమనే చెప్పాలి. మాజీ ఏజెంట్ కబీర్ (హృతిక్ రోషన్) దేశం దృష్టిలో ఓ ద్రోహి. రా విభాగానికి చీఫ్ అయిన కల్నల్ సునీల్ లూథ్రా (అశుతోష్ రాణా)కి ఒకప్పుడు నమ్మిన బంటు–. అలాంటి కబీర్ రా కళ్లుగప్పి అజ్ఞాతంలో గడుపుతుంటాడు. ఓ కాంట్రాక్ట్‌లో భాగంగా జపాన్‌లో అత్యంత శక్తిమంతమైన ఓ వ్యక్తిని అంతం చేస్తాడు. ఆ తర్వాత అతనిపై కలి కార్టెల్ అనే ఓ అజ్ఞాతమైన అసాంఘిక శక్తి కన్నేస్తుంది. కబీర్‌ని తన కార్టెల్‌లో భాగం చేసుకుని భారతదేశాన్ని గుప్పెట్లోకి తీసుకోవాలనేది కలి పన్నాగం. ఆ కార్టెల్ మొదట కబీర్‌కి ఓ టాస్క్ అప్పజెబుతుంది. తనకి గాడ్ ఫాదర్ లాంటి సునీల్ లూథ్రాని అంతం చేయాలనేదే ఆ టాస్క్. చెప్పినట్టే ఆ పనిని పూర్తి చేస్తాడు కబీర్. దాంతో కబీర్‌ని ఎలాగైనా పట్టుకోవాలని రా కొత్త చీఫ్ విక్రాంత్ కౌల్ (అనిల్ కపూర్), భారత ప్రభుత్వం సోల్జర్ విక్రమ్ చలపతి (ఎన్టీఆర్) నేతృత్వంలో ఓ బృందాన్ని రంగంలోకి దింపుతుంది. ఆ బృందంలో లూథ్రా కూతురు వింగ్ కమాండర్ కావ్య లూథ్రా (కియారా అద్వాణీ) కూడా ఒకరు. మరి కబీర్ కోసం విక్రమ్ బృందం మొదలుపెట్టిన వేట ఎలా సాగింది? కబీర్ దేశద్రోహిగా ఎందుకు మారాడు? అతనికీ, కావ్యకీ ఉన్న సంబంధం ఏమిటి? కబీర్... లూథ్రాని చంపడం వెనక ఇతర కారణాలేమైనా




ఉన్నాయా? కబీర్‌కి విక్రమ్ ఎవరో తెలిశాక ఏం చేశాడు? కలి కార్టెల్ వెనకున్న అజ్ఞాత శక్తులు ఎవరు? తదితర విషయాలు ఆసక్తికరంగా మలిచారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచీ ఈ కథలో హీరో ఎవరు? విలన్ ఎవరనే ప్రశ్నే ఎక్కువగా అభిమానుల నుంచి వ్యక్తమైంది. అయితే ఇది హీరో విలన్ల కథ కాదు, ఇద్దరు హీరోల కథ అని ఆరంభ సన్నివేశాలతోనే చెబుతూ సినిమాని మొదలుపెట్టాడు దర్శకుడు. ఇద్దరు హీరోల పరిచయ సన్నివేశాలు విజిల్స్ కొట్టిస్తాయి. జపాన్‌లో హృతిక్ ఫైట్, నౌకలో ఎన్టీఆర్ యాక్షన్ ప్రథమార్ధంలో కీలకం. కబీర్ కోసం సోల్జర్ విక్రమ్ వేట మొదలు పెట్టినప్పటి నుంచి అసలు సిసలు వార్ మొదలవుతుంది. వారిద్దరూ ఒకరికొకరు ఎదురుపడటం, ఆ నేపథ్యంలో యాక్షన్ సన్నివేశాలు థ్రిల్‌ని పంచుతాయి. ముఖ్యంగా స్పెయిన్‌లో సాగే ఛేజింగ్, విరామానికి ముందు ఆకాశంలో విన్యాసాలు కట్టిపడేస్తాయి. విరామానికి ముందు సన్నివేశాల్లో మలుపు ద్వితీయార్ధంపై ఆసక్తిని రేకెత్తిస్తాయి. ప్రథమార్ధంలో యాక్షన్ హంగామానే ఎక్కువగా అనిపించినా, ద్వితీయార్ధంలో కథలో భావోద్వేగ కోణాన్నీ ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. విక్రమ్‌కీ, కార్టెల్‌కీ మధ్య సన్నివేశాలు ద్వితీయార్ధానికి హైలైట్. ఇవన్నీ ఒకెత్తయితే, పతాక సన్నివేశాలు మరో ఎత్తు. రా విభాగం దావోస్‌లో ఒక పక్క ప్రధానిని రక్షించడం, మరోవైపు విక్రమ్, కబీర్ కలిసి చేసే అంతిమ పోరాటం ప్రేక్షకుడిని లీనం చేస్తాయి. పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలూ ఆకట్టుకుంటాయి. కథని ముగించిన తీరు కూడా మెప్పిస్తుంది. కబీర్ పాత్రలో హృతిక్ కనిపించడం కొత్త కాదు. 'వార్'కి కొనసాగింపుగా, ఆ పాత్రని అంతే సమర్థంగా ఇందులో పోషించాడు. యాక్షన్ హీరోగా ఆయన ÷–టసైల్, ఎన్టీఆర్‌తో కలిసి చేసిన పోరాటాలు, సలామ్ అనాలి పాటలో డ్యాన్స్‌లు ఆకట్టుకుంటాయి. ఎన్టీఆర్ యాక్షన్ అవతారం ఈ సినిమాకి మరొక ప్రధాన ఆకర్షణ. ఇందులోని విక్రమ్ పాత్రలో ఒదిగిపోయారు. కియారా అద్వాణీ ఊపిరి ఊయలగా పాటలో తన అందంతో కట్టిపడేస్తుంది. అశుతోష్ రాణా, అనిల్ కపూర్, వరుణ్ బదోలా పాత్రలూ మెప్పిస్తాయి. సినిమా మొత్తం ప్రధానంగా హృతిక్, ఎన్టీఆర్ చుట్టూనే సాగుతుంది. దాంతో మిగిలిన పాత్రలకి పెద్దగా ప్రాధాన్యం దక్కలేదు.

# కేవలం 50లకే సితారే జమీన్ పర్ స్ట్రీమింగ్

బాలీవుడ్ నటుడు, మిస్టర్ ఫర్ఫెక్ట్ ఆమిర్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. పాపులర్ స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ అయిన యూట్యూబ్ లో కేవలం రూ.100లకే ఈ సినిమా ప్రస్తుతం పేపర్–వ్యూ మోడల్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ సినిమాపై మరో బంఫర్ ఆఫర్‌ని ప్రకటించింది చిత్రయూనిట్. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ సినిమాను కేవలం రూ.50లకే అందుబాటులో ఉంచుతున్నట్లు– ప్రకటించింది. దీంతో ఈ సినిమాను చూడాలనుకునేవారు యూట్యూబ్‌లో కేవలం రూ.50 చెల్లిస్తే సరిపోతుంది. ఈ ఆఫర్ ఆగష్టు 15 నుంచి 17 వరకు ఉంటుందని తెలిపింది. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జెనీలియా కథానాయికగా నటించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. లాల్ సింగ్ చద్దా వంటి డిజాస్టర్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని ఆమిర్ ఈ సినిమా చేయడంతో మూవీపై మంచి అంచనాలు ఏర్పడంతో పాటు– మంచి కలెక్షన్లు రాబట్టింది.




# పుష్ప పాటకు బాలయ్య స్టెప్పులు

బాలయ్య మరోసారి తన ఎనర్జీతో అభిమానులను ఉర్రూతలూగించారు. ప్రముఖ నిర్మాత, 'ఆహా' ఓటీటీ అధినేత అల్లు అరవింత్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న బాలయ్య, వేదికపై తెగ సందడి చేశారు. ఈ ఈవెంట్‌లో బాలయ్య, అరవింద్ సహా పలువురు ప్రముఖులు ఫుల్ ఫార్మల్ డ్రెస్‌లో స్టేజ్ పై కనిపించారు. మరింత విశేషం ఏంటంటే, వీరంతా మెడలో నిమ్మకాయల హారాలు ధరించి కనిపించారు. ఇక ఈ కార్యక్రమంలో పుష్ప2కి సంబంధించిన ఎనర్జిటిక్ పాట ప్లే అయ్యే క్రమంలో, బాలయ్య తనదైన స్టైల్‌లో తొడకొడుతూ, చిల్ అవుతూ ఆడియన్స్‌కి వినోదం పంచారు. ఇక వేదికపై ఉన్నవారందరూ 'పుష్ప' సినిమా సిగ్నేచర్ మూవ్‌ను రిపీట్ చేస్తూ సర్‌ప్రైజ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'బాలయ్య బాబు తగ్గేదేలే!' అంటూ నెటిజన్లు కామెంట్లు– పెడుతున్నారు. 'ఆహా'లో బాలయ్య హోస్ట్‌గా బాగా హిట్ అయిన టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్బీకే' కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ షో ద్వారా బాలయ్య టీ–వీ ఆడియన్స్‌కూ మరింత దగ్గరయ్యారు. ఈ నేపథ్యంలో, బాలయ్య – అల్లు అరవింద్ ఒకే వేదికపై కనిపించడం ఫ్యాన్స్‌కు హుషారు తెప్పించింది. వీరిద్దరూ కలిసి ఓ సినిమా చేయాలన్న డిమాండ్ సోషల్ మీడియాలో ఊపందుకుంటోంది.

